# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 15, డిసెంబర్ 2025 | 16 పేజీలు




# పోటెత్తిన.. ఓటర్లు



134 సర్పంచులకు
946 వార్డులకు
ఎన్నికలు నిర్వహణ

రెండవ విడత పోలింగ్
78.34 శాతం

రెండో విడతలో 7
మండలాల్లో మొత్తం
2,08,168 ఓట్లు
పోలైన ఓట్లు 1,63,074

ధరూర్ గ్రామంలోలో ఒకే
ఇంట్లో ముగ్గురు వార్డు
మెంబర్లు గెలుపు

## ప్రశాంతంగా రెండో విడత ఎన్నికలు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతలో ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయి. కాగా రెండో విడతలో 208168 ఓట్లు ఉండగా 1,63074 ఓట్లు పోల్ కాగా 78.34 శాతం పోలింగ్ నమోదయింది. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండవ విడత ఎన్నికల పోలింగ్ 78.34 శాతం నమోదు అయింది. కాగా ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పోలింగ్ నిర్వహించగా ఉదయం నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు మధ్యాహ్నం ఒంటి గంట పోలింగ్ ముగి యడంతో పోలింగ్ కేంద్రం లో ఉన్న ఓటర్ల కి టోకెను లుఇచ్చి అందరూ ఓట్లు వేసే వరకు పోలింగ్ నిర్వహించారు. కాగా రెండో విడత ఎన్నికలలో 7 మండలాలు ఉండగా జగిత్యాల నియోజకవర్గం నుండి జగిత్యాల అర్బన్ జగిత్యాల రూరల్ , బీర్ పూర్, రాయికల్, సారంగాపూర్ , చొప్పదండి నియోజకవర్గం నుండి కొడిమ్యాల, మల్యాల మండలాలలో ఎన్నికలు నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 78.34 శాతం పోలింగ్ నమోదు అయింది.

..మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం.

బీర్ పూర్ మండలంలో మొత్తం ఓటర్లు 17,491మంది ఉండగా, 14,037 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.25 శాతం నమోదు అయింది. ..జగిత్యాల అర్బన్ మండలంలో మొత్తం ఓటర్లు 9,727 మంది ఉండగా, 7,904 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 81.26 శాతం నమోదు



2 లో..





2 లో..

# పార్టీలు.. వర్గాలు!

సర్పంచ్ ఎన్నికల్లో
చీలిపోయిన ప్రధాన పార్టీలు

రెండుగా విడిపోయిన పార్టీల
క్యాడర్

అయోమయం లో పార్టీల
అధిష్టానం

వచ్చే ఎన్నికల కోసం
సన్నద్ధమవుతున్న ప్రధాన
పార్టీలు

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:** ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లు అనే చందంగా ప్రధాన పార్టీల పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో ప్రధాన పార్టీల సభ్యులు ఒకరి కంటే ఎక్కువగా పోటీ చేయడంతో వర్గాలు ఏర్పడ్డాయి. ఎన్నికల ముందు అధిష్టానం ఒకరికి మాత్రమే పార్టీ మద్దతిస్తుందని, మిగతావారు ఎన్నికల బరి నుండి ఉపసంహరించుకోవాలని బుజ్జగింపు ప్రయత్నాలు ఫలించలేదు.సర్పంచ్ ఎన్నికలపై ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజెపి లు ప్రత్యేక దృష్టి సారించగా, రెబల్స్ రూపంలో సొంత పార్టీ నుండి వ్యతిరేకత రావడంతో అందిస్థానం తలలు పట్టుకుంటుంది. ఈనెల 11న నిర్వహించిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులతో పాటు ప్రధాన పార్టీలు నుండి ఆశావాహులు ఎన్నికల బరిలో నిలిచారు. ఒక్కో ఒక్కో పార్టీ నుంచి ముగ్గురు, ఇద్దరు వ్యక్తులు పోటీ చేయడంతో కార్యకర్తలు, నాయకులు ఎవరికి మద్దతు తెలిపాలో తెలియక సతమతమయ్యారు. దీంతో పోటీలో నిలిచిన అభ్యర్థులు



2 లో..

# మేడిపల్లి ఓసీపీ-4 పరిసరాల్లో పులి సంచారం

లింగాపూర్
గ్రామస్థులకు
హెచ్చరికలు..

అప్రమత్తంగా
ఉండాలని అటవీ శాఖ
సూచన

**గోదావరిఖని, ప్రభాతవార్త**

పెద్దపల్లి జిల్లా రామగుండం పరిధిలోని సింగరేణి సంస్థకు చెందిన మూసివేసిన మేడిపల్లి ఓసీపీ-4 ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పులి సంచారం కలకలం రేపుతోంది. ప్రాజెక్టు చుట్టుపక్కల పులి అడుగుల ముద్రలను గుర్తించిన జిల్లా అటవీ శాఖ అధికారులు, ఈ ప్రాంతంలో ఇటీవల పులి సంచారం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ నేపథ్యంలో స్థానికులను అప్రమత్తం చేస్తూ అటవీ శాఖ పలు హెచ్చరికలు జారీ చేసింది.శనివారం ఉదయం ఓసీపీ-4 సమీప ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, అటవీ సిబ్బందితో కలిసి పులి అడుగుల ముద్రలను పరిశీలించారు.

## పోటెత్తిన.. ఓటర్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

అయింది. జగిత్యాల రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 45,021 మంది ఉండగా, 34,976 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.69 శాతం నమోదు అయింది. కొడిమ్యాల మండలంలో మొత్తం ఓటర్లు 37,977 మంది ఉండగా, 29,787 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 78.43 శాతం నమోదు అయింది.

మల్యాల మండలంలో మొత్తం ఓటర్లు 40,307 మంది ఉండగా, 31,060 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.06 శాతం నమోదు అయింది.

రాయికల్ మండలంలో మొత్తం ఓటర్లు 37,959 మంది ఉండగా, 30,031 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.11 శాతం నమోదు అయింది. సారంగాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 19,686 మంది ఉండగా, 15,279 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.61 శాతం నమోదు అయింది.ఒక రెండో విడతలో నిర్వహించిన ఎన్నికలలో 57 రూటు మొబైల్ ఏర్పాటు చేయగా 853 మంది పోలీస్ సిబ్బందితో గొట్టి బంధు బస్సు చేయడం తో ఎలాంటి ఘర్షణలు అవంచనీయ సంఘటనలు జరగలేదు. కాగా చలికాలం కావడం చేత వృద్ధులు ఒకటో కులు వేయించుకోవడానికి కొంచెం ఆలస్యంగా రావడంతో పోలీసు సిబ్బంది వీల్ చైర్లలో తీసుకెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేలా సహాయ సహకారాలు అందజేశారు. చర్ల మండలంలోని ధరూరు గ్రామంలో ముగ్గురు వార్డు సభ్యులు ఒకే ఇంటి నుండి గెలుపొందించడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాలేజ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దంపతులతో కలిసి జగిత్యాల రూరల్ మండలం అంతర్గంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు అలాగే గ్రామం అంతర్ గ్రామములో మాజీ మంత్రి ఆర్థిక సంఘం తొలి చైర్మన్ రాజేశం గౌడ్ దంపతులతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండో విడతలో ఎన్నికలు ప్రశాంతంగా ఉదయం తో పోలీసులతో పాటు పలువురు ఊపిరి పీల్చుకున్నారు.

## పార్టీలు.. వర్గాలు..!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎవరి ధీ మాలో వారు ఎన్నికల ఎన్నికల బరిలో నిలిచి వారి అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఓడిపోయిన వారు పార్టీలకు దూరంగా ఉండగా గెలిచినవారు పార్టీకి అండగా ఉన్నారు. ఎన్నికల సమయంలో ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేస్తూ ఒకరిపై ఒకరు దేశాలనుప్రచారం చేస్తూ ఒకరిపై ఒకరు కోపాలను పెంచుకోవడంతో, కార్యకర్తల్లో సైతం అదేవిధంగా ద్వేషం పెంచుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత ఎన్నికలు ముగియగానే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించేందుకు సమయత్తం అవుతుంది. కాగా పార్టీల్లో రెండు వర్గాలుగా విడిపోయిన క్యాడర్ను కలిపేందుకు అధిష్టానం చర్యలకు ఉపక్రమించింది. ఇప్పటికే గ్రామాల్లో వర్గాలుగా విడిపోయిన కార్యకర్తలు నాయకులు అధిష్టానం చెప్పిన వినోద్ ఇప్పటికే గ్రామాల్లో వర్గాలుగా విడిపోయిన కార్యకర్తలు నాయకులు అధిష్టానం చెప్పిన వినే పరిస్థితుల్లో లేమని, ఎన్నికల్లో నిలచి పార్టీ క్యాడర్, నాయకులు మద్దతు తెలుపకపోవడంతో పాటు తమపైనే సొంత పార్టీ నాయకులు పోటీ చేసి,తమ ఓటమికి కారకులయ్యారని ఆరోపణలు చేయడం విశేషం. వచ్చే ఎన్నికల్లో సైతం పార్టీ మద్దతు ఇచ్చిన ఇవ్వకుండా సొంతంగానే పోటీ చేసి ఎన్నికల్లో గెలుపొందుతామని ఓడిపోయిన అభ్యర్థులు ధీమాలో ఉన్నారు. ఏది ఏమైనా సొంత పార్టీలో రెండు వర్గాలుగా ఏర్పడడం అధిష్టానానికి ఒక సవాలుగా మారిందని, వచ్చే ఎన్నికల్లో ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలనే యోచనలో అధిష్టానం ఉందని తెలుస్తోంది.





## మేడిపల్లి ఓసీపీ-4 పరిసరాల్లో పులి సంచారం

**(మొదటి పేజీ తరువాయి..)**

అడుగుల ఆకృతి, లోతు ఆధారంగా అవి పులివేనని అధికారులు నిర్ధారించారు. ముఖ్యంగా ప్రాజెక్టుకు ఆనుకుని ఉన్న లింగాపూర్ గ్రామం స్మశాన వాటిక సమీపంలో ఈ అడుగుల ముద్రలు కనిపించడంతో అప్రమత్తత మరింత పెరిగింది.

**గ్రామాల్లో ఆందోళన**

పులి సంచారం వార్తతో లింగాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు, పశువులను మేతకు తీసుకెళ్లే గోపాలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు బయటికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. స్మశాన వాటిక సమీపంలో పులి అడుగులు కనిపించడంతో అక్కడికి వెళ్లే వారు తీవ్ర భయంతో వెనుదిరుగుతున్నారు.

**అటవీ శాఖ హెచ్చరికలు**

ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని, అడవులు, పొదలు ఉన్న ప్రాంతాల్లోకి అవసరం లేకుండా వెళ్లకుండా ఉండాలని, పశువులను మేతకు తీసుకెళ్లేటప్పుడు గుంపులుగా వెళ్లాలని, పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దని హెచ్చరించారు. అదేవిధంగా పులి కనిపించినా, దాని జాడలు కనిపించినా వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**నిఘా పెంపు**

పులి కదలికలను గుర్తించేందుకు ఓసీపీ-4 పరిసర ప్రాంతాల్లో నిఘాను పెంచామని అధికారులు తెలిపారు. అవసరమైతే కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేసి పులి సంచారాన్ని నిర్ధారిస్తామని చెప్పారు. గ్రామాలకు దగ్గరగా పులి తిరుగుతున్నట్లు తేలితే, తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఎలా వచ్చింది?**

మేడిపల్లి ఓసీపీ-4 ప్రాజెక్టు మూసివేయబడిన తర్వాత ఆ ప్రాంతంలో అడవులాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని, అడవి జంతువులు ఆశ్రయం పొందే అవకాశాలు పెరిగాయని అధికారులు భావిస్తున్నారు. సమీప అటవీ ప్రాంతాల నుంచి పులి ఈ వైపు వచ్చి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.పులి సంచారం నేపథ్యంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య తెలిపారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అయితే అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని ఆయన సూచించారు. పరిస్థితిపై స్పష్టత వచ్చేవరకు అధికారులు గ్రామాల్లో నిఘాను కొనసాగించనున్నారు.



పర్ణశాలను సందర్శించిన భద్రాచలం జడ్జి

దుమ్ముగూడెం. ప్రభాతవార్త

భద్రాచలం జ్యుడీషియల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ దంపతులు ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను సందర్శించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు జడ్జి శివనాయక్ దంపతులను సాదరంగా ఆహ్వానించారు అనంతరం జడ్జి దంపతులు శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయం ప్రక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని తిలకించారు సీత వాగు వద్ద ఉన్న సీతమ్మ వారి నార చీరల ప్రదేశాన్ని సందర్శించారు పర్ణశాల యొక్క ప్రాసత్యాన్ని ఆలయ సిబ్బంది వారికి వివరించారు

## ఈ నెల 16న పెన్షన్ అదాలత్

**మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**



మణుగూరు ఏరియా లో ఈ నెల 16న (మంగళవారం) ట్రైపా ర్లైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్ ప్రయస్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరుల తో మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపీఎఫ్), కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ఉదయం 10.00 గంటలకు, ఎం.వి.టి.సి, పైలెట్ కాలనీ మణుగూరు ఏరియా నందు పెన్షన్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారుఏరియాలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేసి పదవీ విరమణ పొందిన మాజీ సింగరేణియులు, తాము పొందుతున్న పెన్షన్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత ధృవీకరణ పత్రాలతో ఈ నెల 16న ఉదయం 10.00 గంటలకు పై పేర్కొన్న స్థలంలో నిర్వహించబడే పెన్షన్ అదాలత్‌కు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

**గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు..**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

జిల్లాలో జరుగుతున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు, తీర్థాల, గోళ్ళపాడు, ముదిగొండ, నేలకొండపల్లి, ముజ్జిగుడెం,రాజేశ్వరపురం, కూసుమంచి, జల్లేపల్లి, దమ్మాయిగూడెం, తిరుమలాయపాలెం గ్రామాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీంచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కునువినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల అధికారులు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షించారని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలో ముందస్తు జాగ్రత్తతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

# రెండవ విడత ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

**కాంగ్రెస్ సర్పంచులు 111 మంది**

**బిఆర్ఎస్ సర్పంచులు 18 మంది**

**బి జె పి సర్పంచులు 11 మంది**

**ఇతరులు 4 గెలుచుకున్నారు**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త**

జగిత్యాల జిల్లాలో గ్రామపంచాయతీ రెండవ దప జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ సర్పంచులు అధిక సంఖ్యలో గెలుపొందారు. జగిత్యాల జిల్లాలో 20 మండలాలు గాను రెండవ దపా ఏడు మండలాలలోని 144 గ్రామాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా అందులో 10 గ్రామాలు ఏకగ్రీవం కాగా 134 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించారు. అందులో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు 111 మంది కాగా టిఆర్ఎస్ పార్టీ చెందిన సర్పంచులు 18 మంది బిజెపి పార్టీకి సంబంధించిన సర్పంచులు 11 మంది స్వతంత్రులు 4 మంది గెలుపొందినారు. కాగా 144 గ్రామపంచాయతీలలో 111 సర్పంచులను గెలవడంతో కాంగ్రెస్ పార్టీలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ నెల 20న సర్పంచుల ప్రమాణ స్వీకారం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20న అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేసారి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రమాణస్వీకారం చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సంచాలకురాలు సృజన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి సమక్షంలో ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.

### మూడు దశల్లో ఎన్నికలు

రాష్ట్రంలో ఈ నెల 11న మొదటి దశ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యాయి. ఆదివారం రెండో దశ పోలింగ్ జరిగింది. ఈ నెల 17న మూడో దశ ఎన్నికలు నిర్వహించనున్నారు. అన్ని దశల ఎన్నికల అనంతరం, విజేతలందరికీ ఒకే రోజున బాధ్యతలు అప్పగించనున్నారు.

### 20న తొలి సమావేశం

ఈ నెల 20న అన్ని గ్రామ పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలతో తొలి సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ సమావేశంలోనే సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేసి విధుల్లోకి ప్రవేశిస్తారు.

### ఇదే ప్రమాణం

ప్రమాణస్వీకార కార్యక్రమంలో సర్పంచులు, వార్డు సభ్యులు ఇలా ప్రమాణం చేయనున్నారు:గ్రామ పంచాయతీ సర్పంచినైన/సభ్యుడినైన (విజేత పేరు) అను నేను, శాసనం ద్వారా ఏర్పాటైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉండి, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని పేరున/సత్యనిష్టతో ప్రమాణం చేస్తున్నాను."ప్రమాణపత్రంపై సంతకం చేసిన అనంతరం వారు అధికారికంగా బాధ్యతలు చేపడతారు.

### గ్రామాభివృద్ధికి కొత్త ఊపు

కొత్త పాలకవర్గాల ప్రమాణస్వీకారంతో గ్రామ పాలనకు నూతన ఊపొస్తుందని అధికారులు భావిస్తున్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

---

## ఎన్నిక ఏదైనా.. నల్గొండ గద్దర్ పాటే!.

### పంచాయతీ ఎన్నికల్లో మారుమోగిన ప్రజాగీతాలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

గ్రామాల పాలనకు పట్టం కట్టే పంచాయతీ ఎన్నికల వేళ.. రాజకీయ నినాదాలకంటే ముందుగా ప్రజాగీతాలే ప్రజల మనసులను కదిలించాయి. మైకులు పెట్టగానే, ఆటోల్లో ప్రచారం మొదలవగానే, గల్లీ గల్లీకి వినిపించిన స్వరం ఒక్కటే నల్గొండ గద్దర్ పాట. ఎన్నిక ఏదైనా సరే.. పోరు పంచాయతీదైనా, ప్రజల గొంతులో మాత్రం గద్దర్ గీతాలే మారుమోగాయి. ఎన్నికల ప్రచారంలో ఖరీదైన జింగిల్స్, సినిమాపాటలు పక్కకు నెట్టి.. ప్రజల నాడిని పట్టే గద్దర్ పాటలు ముందుకొచ్చాయి. "పొలం బాట పట్టినోడు.. పాలన బాట పట్టాలి","నా ఊరు నా రాజ్యం" వంటి గీతాలు గ్రామీణ వాతావరణంలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ముఖ్యంగా యువత, కూలీలు, మహిళలు ఈ పాటలకు ఊగిపోతూ ప్రచార ర్యాలీలకు జోష్ ఇచ్చారు.పంచాయతీ స్థాయి ఎన్నికలైనా, సమస్యలు మాత్రం పెద్దవే. రోడ్లు, తాగునీరు, ఉపాధి, పారిశుధ్యం వంటి అంశాలను స్పృశించే గద్దర్ పాటలు ఓటర్ల మనసును నేరుగా తాకాయి. అందుకే అభ్యర్థులు కూడా తమ ప్రచార వాహనాల్లో ఈ పాటలకే ప్రాధాన్యం ఇచ్చారు. ఎక్కడ చూసినా ఒకే స్వరం.. ఒకే సందేశం ప్రజల కోసం పాలన కావాలన్న ఆకాంక్ష.సాధారణంగా ఎన్నికల పాటలు కాలంతో మరిచిపోతాయి. కానీ గద్దర్ పాటలు మాత్రం తరతరాల పోరాట స్వరాలుగా నిలిచాయి. పంచాయతీ ఎన్నికల్లోనూ అదే రుజువైంది. నాయకులు మారినా, పార్టీల రంగులు మారినా.. ప్రజల గుండెల్లో మాత్రం గద్దర్ గీతాలే శాశ్వతంగా నిలిచాయి.అందుకే గ్రామాల్లో ఓ మాట వినిపిస్తోంది.ఎన్నిక ఏదైనా సరే.. ప్రజల పాట మాత్రం గద్దర్ పాటే!"..

## వార్డు మెంబర్ ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలం లోని పందిల్ల గ్రామానికి చెందిన రేవెల్లి రాజు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఈనెల 11న జరిగిన స్థానిక ఎన్నికల్లో వార్డ్ మెంబర్ గా ఎన్నికయ్యారు వివరాలు తెలియాల్సి ఉంది

## నకాశి కళాకారుడు లక్ష్మీనారాయణ మృతి తీరని లోటు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా తొలి తరం నకాశి కళా కారుడు, చిత్ర కారుడు ధనూరి లక్ష్మీనా రాయణ మృతి కళా రంగానికి తీరని లోటు అని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సం జయ్ కుమార్, కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు అన్నారు.. ఆదివారం లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మర ణించారు. జగిత్యాల జిల్లాలో లక్ష్మీ నారాయణ మోహర్రం పండుగకు పెద్ద పులుల పుర్రెలు, బోనాల బొమ్మలు తయారు చేయడంలో నిపుణులు. ఎందరినో ఈ కళలో తీర్చిదిద్ది వాళ్ళ భవిషత్తుకు పునాదులు వేశాడు. ఇతని మృతి పట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, నకాశి సంఘం ప్రతినిధి నాంపల్లి రాజశేఖర్, మాజీ బల్దియా వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, కప్పల శ్రీకాంత్ తదితరులు సంతాపం ప్రకటించారు.

## గ్రామాల పాలనకు కొత్త పగ్గాలు

### కొడిమ్యాల సర్పంచ్ పీఠం జీవన్ రెడ్డి కి

### కొడిమ్యాల మండలంలో 24 పంచాయతీలకు సర్పంచ్‌లు ఖరారు











**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మండల వ్యాప్తంగా 24 గ్రామాల్లో ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకొని గ్రామ పాలనకు కొత్త దిశను సూచించారు. అప్పారావుపేటలో వేల్పుల వినీలా, చెప్యాల్‌లో ఊట్కూరి శ్రీలత, డబ్బుతిమ్మాయిపల్లిలో సురకంటి లావణ్య, దమ్మాయిపేటలో పీట్ల అనూష సర్పంచ్‌లుగా గెలుపొందారు. గంగారాం తండాలో జి.వినోద్ నాయక్, గౌరాపూర్‌లో బండ శ్రీనివాస్ రెడ్డి, హిమ్మత్‌రావుపేటలో మల్యాల అనసూర్య ప్రజాభిమానం పొందారు. మండల కేంద్రంగా భావించే కొడిమ్యాల గ్రామంలో గడ్డం జీవన్ రెడ్డి సర్పంచ్‌గా ఎన్నికై ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నారు. కోనాపూర్‌లో ఏనుగు తిరుపతి, కొండాపూర్‌లో సామంతుల గంగవ్వ, నాచుపల్లిలో బి.నాగలక్ష్మి, నల్లగొండలో మాళవిక శ్రీకాంత్, నమిలకొండలో షాబుద్దీన్, నర్సింహులపల్లెలో ఉక్కురి అర్చన సర్పంచ్‌లుగా బాధ్యతలు చేపట్టనున్నారు. పూడూర్ గ్రామంలో సర్పంచ్ స్థానం ఖాళీగా ఉండగా, రామకిష్టాపూర్‌లో నేరెళ్ల మహేష్, రాంసాగర్‌లో నీలగిరి గంగారావు, శనివారంపేటలో గోలి అయిలయ్య విజయం సాధించారు. శ్రీరాములపల్లిలో కొరండ్ల స్వప్న, సూరంపేటలో ఎ.గంగవ్వ, తిప్పాయిపల్లిలో ల్యాగల రాజేశం, తిరుమలాపూర్‌లో తైదాల అంజయ్య, తురక కాశినగర్‌లో సాధియ, చింతలపల్లి ఏకగ్రీవముగా ఎలుకపల్లి సుమలతలు సర్పంచ్‌లుగా ఎన్నికవడంతో మండలంలో కొత్త పాలనకు శ్రీకారం చుట్టింది.

## ఓసీపీ-4లో మర్మం. పులి జాడలా? స్క్రాప్ దందా తెరనా?

### రామగుండం సింగరేణి మూసివేసిన ప్రాజెక్టులో అనుమానాల గుబులు?

గోదావరిఖని, ప్రభాతవార్త: ....రామగుండం సింగరేణి సంస్థ పరిధిలోని మూసివేసిన మేడిపల్లి ఓసీపీ-4 ప్రాజెక్టు ఇప్పుడు రెండు విరుద్ధ అంశాలతో జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు పులి సంచారం అంటూ అటవీ శాఖ హెచ్చరికలు, మరోవైపు కోట్లాది రూపాయల విలువైన స్క్రాప్ మాయమవుతుండటంతో.. అసలు అక్కడ కనిపిస్తున్న జాడలు పులివేనా? లేక స్క్రాప్ దందాకు కప్పిపుచ్చే దొంగలపనా? అన్న సందేహాలు తలెత్తుతున్నాయి.

### మూసివేత తర్వాత ఓసీపీ-4 పరిస్థితి

మేడిపల్లి ఓసీపీ-4 ప్రాజెక్టు మూసివేసిన తర్వాత ఆ ప్రాంతం దాదాపు నిర్జనంగా మారింది. భారీ యంత్రాలు, కన్వేయర్ భాగాలు, ఐరన్ స్ట్రక్చర్లు, కేబుళ్లు, స్క్రాప్‌కు ఉపయోగపడే సామగ్రి ప్రాజెక్టు పరిధిలోనే మిగిలిపోయాయి. సరైన భద్రత, నిరంతర నిఘా లేకపోవడంతో ఈ ప్రాంతం అక్రమ కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి.

### పులి జాడల కథ మొదలైన వేళ

ఇటీవల ఓసీపీ-4 పరిసరాల్లో పులి అడుగుల ముద్రలు కనిపించాయని అటవీ శాఖ ప్రకటించడంతో ఒక్కసారిగా ప్రాంతమంతా అప్రమత్తమైంది. లింగాపూర్ గ్రామ స్మశాన వాటిక సమీపంలో అడుగుల ముద్రలు కనిపించాయని అధికారులు చెప్పారు. గ్రామస్తులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. రాత్రివేళ బయటకు రావద్దని, పొలాల వైపు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.కానీ ఇదే సమయంలో మరో విషయం నెమ్మదిగా బయటకు వస్తోంది!!ప్రాజెక్టు పరిధిలో భారీగా స్క్రాప్ మాయమవుతోంది!

### కోట్లాది రూపాయల స్క్రాప్ గల్లంతు?

స్థానిక సమాచారం ప్రకారం, ఓసీపీ-4లో ఉన్న విలువైన ఐరన్ స్క్రాప్, పాత యంత్ర భాగాలు, స్టీల్ నిర్మాణాలు క్రమంగా కనిపించకుండా పోతున్నాయి. ఒక్కోసారి ట్రక్కుల కొద్దీ సామగ్రి రాత్రివేళ తరలిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ స్క్రాప్ విలువ కోట్ల రూపాయలకు చేరుతుందన్న అంచనాలు ఉన్నాయి.సింగరేణి ప్రాజెక్టు మూసివేత తర్వాత స్క్రాప్ వేలం ప్రక్రియ పూర్తిగా జరగకపోవడంతో, ఈ అక్రమ తరలింపుపై అనుమానాలు బలపడుతున్నాయి. "పులి భయం పేరుతో ఎవరూ ఆ ప్రాంతానికి రాకుండా చేస్తే.. దందాకు మరింత స్వేచ్ఛ దొరుకుతుంది" అన్న వాదన వినిపిస్తోంది.

### పులి అడుగులపై అనుమానాలు

కొంతమంది స్థానికులు పులి అడుగుల ముద్రలపై కూడా సందేహం వ్యక్తం చేస్తున్నారు."ఇంత జనావాసాల మధ్య నిజంగా పులి తిరుగుతుందా? లేక మానవ కదలికలను భయపెట్టేందుకు కావాలనే ఈ ప్రచారమా?" అని ప్రశ్నిస్తున్నారు. పులి జాడలుగా చెబుతున్న ముద్రలు స్పష్టంగా లేవని, అవి వేరే జంతువులవి లేదా కావాలనే సృష్టించినవై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అటవీ శాఖ మాత్రం తమ పరిశీలనలో అవి పులి అడుగులేనని చెబుతోంది. కానీ ఇప్పటివరకు కెమెరా ట్రాప్‌ల్లో పులి స్పష్టంగా కనిపించకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది.

### ఎవరి ప్రయోజనం కోసం?

పులి సంచారం వార్తల వల్ల ఓసీపీ-4 ప్రాంతానికి సాధారణ ప్రజలు, మీడియా, ఇతర శాఖల అధికారులు వెళ్లడం తగ్గింది. ఇదే సమయంలో స్క్రాప్ దందా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు రావడం గమనార్హం. ఇది యాదృచ్ఛికమా? లేక పథకం ప్రకారమే జరిగిందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు చర్చకు వస్తున్నాయి.

### నిఘా లోపమే కారణమా?

సింగరేణి యాజమాన్యం, భద్రతా విభాగం సరైన నిఘా పెట్టకపోవడమే ఈ పరిస్థితికి కారణమన్న విమర్శలు ఉన్నాయి. మూసివేసిన ప్రాజెక్టులపై ప్రత్యేక భద్రతా విధానం లేకపోవడం వల్లే స్క్రాప్ మాయం అవుతోందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. అక్రమ తరలింపులో లోపలి సమాచారం ఉన్నవారి పాత్ర ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని..ఓసీపీ-4 ప్రాంతంలో తక్షణమే సింగరేణి, అటవీ, పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలు నిర్వహించాలి.కెమెరా ట్రాప్‌ల ద్వారా పులి సంచారంపై స్పష్టత తీసుకురావాలి.స్క్రాప్ నిల్వలు, రికార్డులపై ప్రత్యేక ఆడిట్ చేయాలి.అక్రమ తరలింపుకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

### మిలియన్ డాలర్ల ప్రశ్న

ఓసీపీ-4లో నిజంగా పులి తిరుగుతోందా? లేక పులి జాడల మాటలు వినిపిస్తున్న వేళ.. వెనుక పెద్ద స్క్రాప్ దందా నిశ్శబ్దంగా నడుస్తోందా?ఈ రెండు అంశాలకు స్పష్టత రాకపోతే, ఒకవైపు ప్రజల్లో భయం.. మరోవైపు ప్రభుత్వ ఆస్తుల దోపిడీ కొనసాగుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.ఇప్పుడు అవసరం!!భయాన్ని కాదు, నిజాన్ని బయటకు తీసుకురావడం.

# కాంగ్రెస్ హామీలు ప్రజలకు శాపాలు

-- ఓటు దెబ్బతో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

-- ఎమ్మెల్యే కౌశిక్





**వీణవంక, ప్రభాత వార్త:** గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలు శాపంగా మారాయని, రేపు జరుగబోయే సర్పంచ్ ఎన్నికల్లో ఓటుతో కాంగ్రెస్ పార్టీ బుద్ధి చెప్పాలని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మూడవ దశ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఆదివారం వీణవంక మండలంలోని ఘన్ముకుల, ఎలబాక, రెడ్డిపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీలో ఉన్న సర్పంచులైన గాజుల శంకర్, రమ భూమయ్య, నిర్మల సత్యనారాయణ లకు మద్దతుగా ఆదివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దెనెక్కిన రెండు సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. నేడు గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులే దర్శనమిస్తున్నాయి. స్థానికంగా నేను ఎమ్మెల్యేగా ఉండి వేరే పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి జరగదని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకం నా ద్వారా సర్పంచుల ఆధ్వర్యములో గ్రామాలకు వస్తాయని, రేపు జరుగబోయే సర్పంచ్ ఎన్నికల్లో అవినీతి పరులను కాకుండా బిఆర్ఎస్ బలపరిచిన గెలిపించాలని విజ్ఞప్తి చేశాడు.

### -- బిఆర్ఎస్ లో చేరికలు...

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, ఎలబాక గ్రామాల నుండి బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లో నుండి బిఆర్ఎస్ లో చేరేందుకు రాగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సాదవ రెడ్డి, మాజీ సర్పంచులు కాంత రెడ్డి, పోతుల నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ దేవయ్య, మాజీ ఎంపీటీసీ సంజీవ రెడ్డి, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, కాంతాల రాజి రెడ్డి లతో వివిధ గ్రామాల బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఆర్ కె పురం గ్రామ పంచాయితిలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ప్రభాత వార్త వెంకటాపురం



బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి డి రమ్య ఎన్నికల గుర్తు కత్తెర పై ఓటు ముద్ర వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న బిఆర్ఎస్ నాయకులు. గత 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పనులు విస్తృతంగా ప్రజలకు వివరిస్తున్నారు. బిఆర్ఎస్ సర్పంచ్ గా వి ఆర్ కె పురం గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తున్నారు . ఏ నిధులు అయినప్పటికీ 80 శాతం సిసి రోడ్లు 20 శాతం కంకర రోడ్లు వేసుకొని అభివృద్ధి చేసిన ఘనత ఒక బిఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని కాంగ్రెస్ కలబొల్లి మాటలు నమ్మొదన్నారు. ఆరుగారంటీలు 60 అబద్దాలు అనే నినాదంతో ముందుకు వచ్చిన ప్రభుత్వం గ్రామ పంచాయతీల పాలనను విస్మరించిందన్నారు. వీఆర్కే పురం గ్రామపంచాయతీలో మట్టి పోయాక పోగా వీధిలైట్లు కూడా గతి లేని పరిస్థితిలో గ్రామపంచాయతీ ఉందన్నారు. కావున ప్రజలే ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు వాటర్ ట్యాంకులు కట్టించి ప్రతి వీధిలో నల్లాలు పెట్టించి ప్రజలకు అందు బాటులో ఉన్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నర సంవత్సరాలలో గ్రామ పంచాయతీలు పడకేసాయి అన్నారు. పంచాయితిలో పార్కు నిర్మాణం, స్మశాన వాటిక నిర్మాణం , మంచినీటి సౌకర్యం కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. మళ్ళీ మీ ముందుకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా డి రమ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి మీ ముందుకు వస్తున్నారన్నారు. మీ ఓటు కత్తెరకు వేసి గెలిపింఛి గ్రామపంచాయతీ అభివృద్ధి సహకారం అందించాలని కోరారు. మా గ్రామ పంచాయితీ బాధ్యత మేము చూసుకుంటాం అనే నినాదంతో ప్రచారంలో బిఆర్ఎస్ దూసక పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మల్యాల మేజర్ పంచాయతీని కైవసం చేసుకున్న బిజెపి

సర్పంచ్ గా విజయం సాధించిన బొట్ల జయ



**మల్యాల, ప్రభాతవార్త** జగిత్యాల జిల్లాలోని మేజర్ గ్రామ పంచాయతీలలోని అధిక వార్డు స్థానాలు కలిగి పాత తాలూకా, మండల కేంద్రమైన మల్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం బీసీ మహిళలకు కేటాయించగా, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి ,టిఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులు మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ కుర్చీని బిజెపి దక్కించుకుంది, ఓట్ల లెక్కింపు రాత్రి 10 గంటల వరకు సాగింది, అయితే ఈ ఎన్నికల్లో ప్రముఖ బిజెపికి చెందిన సీనియర్ నాయకులు బొట్ల ప్రసాద్ సతీమణి బొట్ల జయ సమీప అభ్యర్థి బి ఆర్ ఎస్ కు చెందిన దొంతర వేణి లావణ్య పై 898 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు,

## ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాలి

.ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ఎన్నికలు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ములుగు మండలంలోని ఇంచర్ల, బరిగలాని పల్లి, జవహర్ నగర్, వెంకటాపూర్ మండలంలోని లింగా పూర్, ఎల్లారెడ్డిపల్లి, నల్లగుంట, పాలంపేట, రామంజపూర్, నారాయణ గిరి నర్సాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో సాగుతున్న పోలింగ్ సరళిని సమీక్షించి, పోలింగ్ స్థావరాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి వివాదాలు, అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# కోరుట్ల వార్త

## శివాలయం షెడ్ నిర్మాణం కోసం శ్రీపతి శ్రీనివాస్ రూ.1లక్ష 116 విరాళం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని తొంబారారావు పేట గ్రామ శివాలయంలోషెడ్ నిర్మాణం విరాళంగా ముంబయి లో ఉంటున్న శ్రీపతి శ్రీనివాస్ ఆలయ లో నూతనంగా నిర్మిస్తున్న షెడ్ కోసం రూ. 1 లక్ష116విరాళం ప్రకటించి ద్రాతుత్వాన్ని చాటుకున్నారు. ఆలయ నిర్మాణంలో తాను భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నానని, ఈ ధాతృత్వం శివాలయం అభివృద్ధికి ఆదర్శనంగా నిలుస్తుందని గ్రామస్థులు అభినందించారు.

## ఘనంగా అష్టాదశ కలశ మహా పడిపూజ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని కాల్వగడ్డ ప్రాంతంలో గల గరిపెల్లి సంతోష్ గురుస్వామి నివాసంలో అర్చకులు చక్రవర్తుల తేజ, శివపురం వినయ్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన అష్టాదశ కలశ మహా పడిపూజ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులకు ఫల, పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భజన కీర్తనలు, శరణ ఘోషల మధ్య పడిపూజ ప్రాంగణమంతా మార్మోగింది. అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిద్రాల నారాయణ, గురుస్వాములు కటుకం శివ, దగ్గుల నర్సయ్య, తోట రాజు, మద్రిపల్లి శంకర్ గౌడ్, వంగ శ్రీధర్లతో పాటు అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బిజెపి సీనియర్ నేత మృతి

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కోరుట్ల పట్టణంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి విగ్రహాన్ని నెలకొల్పిన బీజేపీ సేవకుడు కైరంకొండ రాజేశం శనివారం రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా రాజేశం మృతదేహానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు డా“రాచకొండ యాదగిరి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపెల్లి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ఏలేటి నరేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, బిజెపి మాజీ కౌన్సిలర్ మడవేని నరేష్, జిల్లా నాయకులు తిరుమల వాసు, చిరుమల్ల ధనుంజయ్, తునికి భాస్కర్, తోట దుర్గా ప్రసాద్ లు భారతీయ జనతా పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో గత తొమ్మిది రోజుల నుండి వైభవంగా జరుగుతున్న మహాభారత నవహ్నిక ప్రవచన మహా యజ్ఞం ముగింపు కార్యక్రమం సందర్భంగా శృంగేరి శారద పీఠ ఆస్థాన పండితులు ప్రవచన నిధి సనాతన ధర్మ సవ్యసాచి డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష సంఖ్యలో భక్తులు మాతలు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి నిర్ధానంద భక్తుల య్యారు. ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక పండితులు శ్రీ మాన్ నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక ప్రవచన యజ్ఞం నడిపిస్తున్న బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ని సన్మానించారు. అనంతరం శ్రీమాన్ వేణుగోపాల ఆచార్య కౌశిక ని సంతోష్ శాస్త్రి ఘనంగా సన్మానించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణాన్న క్రతులను జనమంచి భారత్ శర్మ, శ్రీమాన్ సముద్రాల వేణుగోపాల చారి, గోసం గారి మహదేవ శర్మ, నిర్వహించారు ఈ కార్యక్రమంలో యజ్ఞ ప్రవచక నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్, శీల శ్రీనివాస్,



మార కైలాసం కోటగిరి శ్రవణ్ కుమార్, బోనగిరి రామనారాయణ, ముసి పట్ల దేవేందర్, జిల్లా ప్రభాకర్, నూనె కుమార్, మార రాజేశం, ఎర్ర అశోక్, క్యాస శేఖర్, కేఎల్. (గ్రూప్స్) అధినేత కొండ లక్ష్మణ్, మరియు, టీవీ సూర్యం, గీతా భవన్ కార్యదర్శి పాంపట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం ,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఓడినప్పటికీ ఇచ్చిన మాటను నెరవేర్చిన సర్పంచ్ అభ్యర్థి

ముత్తారం, ప్రభాతవార్త:



ఓడినప్పటికీ తాను ఇచ్చిన మాటను నెరవేర్చాడు ఓ సర్పంచ్ అభ్యర్థి. ముత్తారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన నూనేటి కృష్ణ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ చుట్టూ పెన్సింగ్ వేయిస్తానని హామీ ఇచ్చాడు. అయితే ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ నూనేటి కృష్ణ ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్సింగ్ ఏర్పాటు చేయించేందుకు జేసీబీ సహాయంతో చెట్లను తొలగించి చదును చేయించి, పనులు ప్రారంభించారు. దీంతో ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన సర్పంచ్‌ను అభినందించిన మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలో ఎన్నికైన నూతన సర్పంచ్‌లను రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం అభినందించారు. కాంగ్రెస్ బలపరచగా నూతన సర్పంచ్‌లుగా ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ మంత్రి శ్రీధర్‌బాబును శనివారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నూతన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి కృషి చేయాలని, అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు తాను ఎప్పుడూ అండగా నిలుస్తానని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని, ప్రజా ప్రభుత్వానికి మరింత పేరు తీసుకు రావాలని, రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో ఇదే తరహా ఇంకా మంచి ఫలితాలు వచ్చేలా ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవి శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, సర్పంచ్‌లు ఇంద్ల క్రిష్ణవేణి సదయ్య, గడ్డం రాజేశం, మెంగాని నమత తిరుపతి, బియ్యాని శివకుమార్, రాపెల్లి రాజయ్య, ఊట్ల చరణ్, చిలువేరు జ్యోతి లక్ష్మణ్, తాని ప్రభాకర్, చొప్పరి సంపత్, బొంతల అన్నపూర్ణ ఉపేందర్ పటేల్, పెగడ తిరుమల కుమార్ ఉన్నారు.

# కేశనపల్లి కొనుగోలు కేంద్రంలో నిర్వహకుల నిర్లక్ష్యపు నిర్వాకం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహకులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహకుల నిర్లక్ష్య నిర్వాకంతో ఓ రైతు కంగు తిన్నాడు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు తాత కుమార్ తన ధాన్యం అమ్మేందుకు గత పది రోజుల క్రింద ఐకెపి కేంద్రంకు తరలించి కుప్ప పోసుకున్నాడు. అయితే తన సోదరుడు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉండటంతో దాదాపు వారం రోజుల పాటు ఐకెపి సెంటర్‌కు వెళ్లలేదు. ఈ క్రమంలో ఎన్నికలు ముగిసిన అనంతరం శనివారం కొనుగోలు కేంద్రానికి వెళ్లి తన ధాన్యం కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు. తన ధాన్యం ఎక్కడని నిర్వాహకులను నిలదీయడంతో అసలు నిర్వాకం బయట పడిరది. అయితే తూకం వేసిన ధాన్యానికి అదే గ్రామానికి చెందిన మరొక రైతు పేరు మీద ట్రక్ రశీదు రాశారు. ఇదేంటని రైతు కుమార్ నిర్వహకులను నిలదీశాడు. విషయం తెలుసుకున్న ఐకెపి అధికారులు ఐకెపి సెంటర్‌కు చేరుకొని సంఘటనపై ఆరా తీశారు. కుమార్‌ను సముదాయిస్తూ మరొక రైతు పేరు మీద ఇచ్చిన ట్రక్ రశీదును రద్దు చేసి, కుమార్‌కు బదిలీ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో చరిత్ర సృష్టించిన కల్లెడ గ్రామం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామం బీసీ ఉమెన్ రిజర్వేషన్ లో కరారు కాగా 12 వార్డులలో 2619 ఓటర్లు ఉన్నారు అందులో ఈ సారి 1977 ఓట్లు పోలయ్యాయి ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు చేతుకూరి గంగోత్రి పరశురామ్ ,కుంట మల్లీశ్వరి శ్రీనివాస్ ఉన్నారు కాగా చేతుకూరి గంగోత్రి పరశురామ్ తన ప్యానెల్ లో 11 మంది వార్డు అభ్యర్థులను బరిలో దింపారు అందులో ఏదు,ఎనిమిది వార్డులు ఏకగ్రీవం కాగా మిగతా వార్డులు పోలింగ్ లో విజయం సాధించడం జరిగింది మొత్తం 11 వార్డు అభ్యర్థులను బలపర్చగా అందులో 10 వార్డుల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించారు ఇక సర్పంచ్ బరిలో దిగిన చేతుకూరి గంగోత్రి పరశురామ్ 1557 ఓట్లు కుంట మల్లీశ్వరి శ్రీనివాస్ 358 ఓట్లు పైన 1260 ఓట్ల పైచిలుకు అత్యధిక మెజార్టీ తో భారీ విజయం సాధించారు ఈ విజయం తో గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.

# బి డబ్ల్యూ ఐ దక్షిణ ఆసియాకు స్వదేశ్‌కు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బి డబ్ల్యూ ఐ తమిళనాడులోని చెన్నైలో ఈ నెల డిసెంబర్ 15, 2025 న, నిర్వహించనున్న వలసల పై జాతీయ కూటమి కీలక సమావేశాన్ని నిర్వహి స్తోంది. ఈ జాతీయ కూటమి సమావేశం, తమ తమ భౌగోళిక ప్రాంతాల్లో అంతర్జాతీయ వలస సమస్యల పై పనిచేస్తున్న వివిధ భాగస్వాములను ఒకచోటికి తీసుకురావడానికి - వలసలను నియంత్రించే మారుతున్న విధానాలు, అలాగే రాష్ట్ర మరియు జాతీయ స్థాయి వలస కార్మికుల కార్యక్రమాలపై చర్చించడానికి ఉద్దేశించబడింది. ఈ కూటమి వలసదారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేరుకోవడంలో ఎదురవుతున్న సవాళ్లు మరియు పురోగతి, అలాగే ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలను బలపర్చడంపై అనే అంశం పై ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు ఒక ప్రత్యేక సెషన్ లో తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ వలస కార్మికుల కోసం చేపట్టిన "సీఎం ప్రవాసి ప్రజావాణి" గల్ఫ్ కార్మికుల సమస్యలకు ఎలా ఒక వేదికల పనిచేస్తున్నది వివరించానున్నారు. ఈ కార్యక్రమం లో వివిధ దక్షిణా ఆసియ ప్రతినిధులు, పాలసీ అధికారులు, తమిళనాడు ఎన్ఆర్ఐ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొననున్నారు.

# చరిత్ర సృష్టించిన తుంగూరు సర్పంచ్ అభ్యర్థి రాజగోపాల్ రావు

## రికార్డు మెజార్టీ క్లీన్ స్వీప్ తో అన్ని వార్డులలో ఏకచత్రాధిపత్యం

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తొంగురు గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు సంగ్రామం, హోరాహోరీగా సాగినట్టు కనిపించిన చివరకు ప్రజలు విద్యావంతుడైన రాజగోపాల్ రావు కే పట్టం కట్టారు. తుంగూరు చరిత్రలో కనివిని ఎరుగని విధంగా 493 ఓట్ల అత్యధిక మెజార్టీతో పాటు అన్ని వార్డులు క్లీన్ స్వీప్ చేసి 12 కు 12 వార్డులు రాజగోపాలరావు వర్గం వారే గెలుచుకొని ఏకచత్రాధిపత్యం చెలాయించారు. 30 సంవత్సరాల ముందు సర్పంచ్ గా గ్రామానికి చేసిన అభివృద్ధి తన విజయానికి దోహదం చేసిందని తను నమ్ముకున్న ప్రజలు అక్కున చేర్చుకున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని ప్రజలకు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వాము కాకుండా గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామాన్ని జిల్లాలోనే అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తన విజయానికి సహకరించినటువంటి గ్రామ ప్రజలకు తనకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించినటువంటి ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

# మహాభారత నవాహ్నిక ప్రవచన మహా యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి కన్వెన్షన్ లో జగదాలయ ఆధ్యాత్మిక బృందము జగిత్యాల వారి ఆధ్వర్యంలో విశ్వ కళ్యాణ మహాభారత ప్రవచ నములు... శృంగేరి జగద్గురువుల దివ్య ఆశస్సులతో... విశ్వ కళ్యాణం కోసం శృంగేరి శారద పీఠ ఆస్థాన పండితులు ప్రవచన నిధి సనాతన ధర్మ సవ్యసాచి డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి గారిచే మహాభారత నవాహ్నిక ప్రవచన మహ యజ్ఞం కార్యక్రమంలోమాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

# బీర్పూర్ మండలంలో సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించిన అభ్యర్థులు

**బీర్పూర్ ప్రభాతవార్త**, జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల్ లో గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులలో 11 మంది కాంగ్రెస్ వారు కాగా ఒకరు టిఆర్ఎస్, ఒకరు బిజెపి, ఇతరులు ముగ్గురు సర్పంచులుగా ఎన్నిక అయ్యారు. మండలంలో బీర్పూర్ గ్రామంలో హరీష్, నరసింహులపల్లి గ్రామంలో సృజన్, తుంగూరు గ్రామంలో రాజగోపాల్ రావు, కందన కుంట గ్రామంలో నరసయ్య, కండ్లపల్లి గ్రామంలో సత్తవ్వ, కోల్వాయి గ్రామంలో లక్ష్మణ్, కోమన్ పల్లి గ్రామంలో రజిత, స్వాతి, రేకుల పెల్లి గ్రామంలో శేఖర్, రంగసాగర్ గ్రామంలో సాగర్, కమునూరు గ్రామంలో శ్రీనివాస్, మంగల గ్రామంలో సతీష్, ఇందిరా నగర్ గ్రామంలో శ్రీలత లు సర్పంచ్ లుగా గా ఎన్నికైనారు.

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకం

ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని ప్రముఖ సైకాలజిస్ట్, పేరెంటింగ్ కోచ్ అడ్డిగా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం విజ్ డమ్ హై స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థుల పట్ల తల్లి దండ్రుల బాధ్యతపై అవగాహన సదస్సును పట్టణంలోని విదిత్ రెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రముఖ సైకాలజిస్ట్, పేరేంటింగ్ కోచ్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సమాజంలో పిల్లల పట్ల తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు తగిన సమయాన్ని కేటాయించాలని కోరారు. ప్రతిదానిపై పిల్లలపై కోపగించుకోవద్దని, ప్రతి విషయాన్ని శాంతంగా వారి సున్నిత మనస్సుకు హాని కలగకుండా వివరించాలన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు తగిన సమయాన్ని కేటాయించి చదువు పట్ల ఆసక్తి కలిగేలా వ్యవహరించాలన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఏవి రామారావు మాట్లాడుతూ పేరెంట్ అవగాహన సదస్సుకు తల్లిదండ్రులు భారీగా తరలి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ సలహాలు, సూచనలు స్వీకరించాలన్నారు. తద్వారా మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడతాయని పేర్కొన్నారు. అనంతరం తల్లిదండ్రులతో ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాదాస్తు శ్రీనివాస్ ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్లకు సన్మానం


హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో పథకాలు సాధించిన హుజురాబాద్ గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా కు చెందిన కరాటే విద్యార్థిని, విద్యార్థులకు ఆదివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరాటే మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే జలీల్, పలువురు ఘనంగా సన్మానించారు. కరాటే లో జలీల్ ఆధ్వర్యంలో అనేక బహుమతులను రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని హుజురాబాద్ పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు వేల్పుల రత్నం, రిటైర్ పిడి సొల్లు సారయ్య, మార్కెట్ మాజీ డైరెక్టర్ ఎండి. ఖాలీద్ హుస్సేన్, బిసి నాయకులు ఉప్పు శ్రీనివాస్ పటేల్, కొలిపాక సమ్మయ్య, రిటైర్ ఎంఈఓ జమదగ్ని, తులసి లక్ష్మణామూర్తి, మేకల మల్లేష్, మధు, గోస్కుల నాగమణి, ఎండి. నవాబ్, ఎండి. సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## హరి హర క్షేత్రంలో మహా పూజ

నారికేళం,దర్మదడం స్వీకరించిన కూన గోవర్ధన్



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:** పట్టణంలోని అయ్యప్ప స్వామి అలయం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్ స్వామి 18 వ సారి మాలదారణ పుర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం అలయం లో మహపడి పూజ నిర్వహించగా.. అర్చకులు నారంబట్ల హరిప్రసాద్ శర్మ, బి జింహం, విధు మోళి శర్మ , నారంబట్ల భరద్వాజ శర్మ ల కరకమములచే గణపతి , సుబ్ర హ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.18 వ దిక్ష సందర్భంగా ముద్రవాడి (దర్మదడం), కోబ్బరి చెట్టును స్వికరించారు.పూజా కార్యక్రమం అనతరం గురు సన్మానం జరిగింది. పుజ కార్యక్రమలలో అలయ వ్యవస్థాపకులు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు, పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, కాంగ్రెస్ నాయకులు కోమిరెడ్డి విజయ్ అజాద్, మాజీ సర్పంచ్ పుదరి నర్సగౌడ్,మాజీ ఉపసర్పంచ్ జెట్టి లింగం, అలయకార్యనిర్వహహణ కమిటీ అధ్యక్షుడు గంగుల వివేక్, అలయ గురుస్వామి మంత్రి అంజయ్య, అలయకమిటి అధ్యక్షుడు దోమ్మటి ప్రవిణ్, అలయ కమిటి ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్,బసెట్టి హరీష్ ,బండరి మారుతి, ఉజ్జగిరి శ్రీనివాస్, ఎలిగేటీ రమేష్, అవుట్ల లక్ష్మణ్, ఓడ్యాటీ శ్రీహరి, చింతకీంది నందగోపాల్, పుప్పాల చిన్న అంజయ్య, ఓడ్యాటీ నారయణ, సౌడల సంజీవ్, జిందం శ్రీనివాస్, అరె రమేష్ యాదగిరి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొలంపల్లి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఈటల

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



హుజురాబాద్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తల్లి పొలంపల్లి సమ్మక్క గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతఇ చెందగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఆదివారం చెల్పూర్‌లోని శ్రీనివాస్ రెడ్డి స్వగృహానికి వెళ్లి సమ్మక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ సృష్టిలో తల్లిలేని లోటు ఏ జీవికైన అందించలేమని మనో నిబ్బరంతో ఆమె అశయాల సాధనకు కృషి చేయాలని ఈటల సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సమ్మక్క కూతురు చిన్నక్క విజయారెడ్డి, పొలంపల్లి ఆదర్శం రెడ్డి, బిజెపి నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి కంకాణాల రమాదేవి, పంజాల లక్ష్మి, మండల సాయిబాబా, మహిపాల్ రెడ్డి, బంగారి సారయ్యలతో పాటు పలువురు కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

టీపీసీసీ డెలిగేట్ సభ్యులు సుజిత్ రావు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులే అత్యధికంగా గెలుచుకున్నారని, తెలంగాణలో కాంగ్రెస్ హవా ఇంకా కొనసాగుతోందని... టీపీసీసీ డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు పేర్కొన్నారు. ఆదివారం మెట్ పల్లి పట్టణంలోని సుజిత్ రావు నివాసంలో సర్పంచ్ లుగా గెలిచిన కొత్త దామరాజు పల్లి సర్పంచ్ ఏగ్యారపు లింబాద్రి, ఎర్ధండి సర్పంచ్ కల్లెడ గంగాధర్ అలాగే వేంపల్లి ఉప సర్పంచ్ గా గెలుపొందిన రోడ్డ హారిక రాజు లను ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మల్లాపూర్ ఏఎంసీ డైరెక్టర్ బద్దం రాధా సుధాకర్ రెడ్డి,కిసాన్ సేల్ జిల్లా కాంగ్రెస్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి మెండు గంగారెడ్డి,లోకా ప్రతాప్ రెడ్డి,మామిడి రాజశేఖర్ రెడ్డి,బద్దం సుధాకర్ రెడ్డి,బద్దం వెంకట్ రెడ్డి,ఎగ్యరపు రాకేష్,రాహుల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యురాలు ఒస్కుల కీర్తనకు ఘన సన్మానం

కమలాపూర్, ప్రభాత వార్త:



చిన్న వయసులో వార్డు సభ్యురాలు కావడం అభినందనీయం అని, కీర్తన ముందడుగుతో యువతి, యువకులు రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తి చూపుతారని అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాము తెలిపారు. కమలాపూర్ లో మొదటి విడత జరిగిన పంచాయితీ ఎన్నికల్లో 12 వ వార్డు సభ్యురాలుగా అతి చిన్న (25) వయసులో గ్రామ పంచాయితీలో అడుగుపెడుతున్న ఒస్కుల కీర్తన ను అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాము శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ చిన్న వయసులో మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్ గా పోటీ చేయాలని ఆలోచన రావడమే గొప్ప విషయమని అన్నారు. ప్రత్యర్థుల ఎన్నో రకాలుగా దుష్ప్రచారాలు చేసిన 12 వ వార్డు ప్రజలు కీర్తన కి పట్టం కట్టడం అభినందనీయం అన్నారు. పెళ్లి కాని అమ్మాయికి ఓటు వేస్తే ఓటు వృధా చేసుకున్నవారు అవుతారని ప్రచారం చేసిన కీర్తన కృంగి పోకుండా మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళి ప్రజల మన్ననలు పొంది విజయం సాధించడం గొప్ప విషయమని అన్నారు. కీర్తన గెలుపు ఎంతో మంది యువతి, యువకులకు ఆదర్శమని, కీర్తనను ఆదర్శంగా తీసుకుని రాబోయే రోజుల్లో యువత రాజకీయాల వైపు మొగ్గు చూపుతారని పేర్కొన్నారు. రాజకీయాల్లో డబ్బు ఒక్కటే ఉంటే సరిపోదు అని దానికి తగిన పేరు కూడా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలుగూరి కిషోర్, పుల్ల శోభన్ బాబు, కొలుగూరి లక్ష్మణ్, మాట్ల మహేశ్వర్, శనిగరపు అరుణ్, ఇసంపల్లి అనిల్, ఇసంపల్లి స్టాలిన్, శనిగరపు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు

**జిల్లాలో రెండో విడత పోలింగ్ 84.41శాతం**

**మొత్తం 1,04,905 ఓట్లలో పోలైన ఓట్లు 88,553**



సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 14, ప్రభాతవార్తగ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రెండో విడత ఎన్నికల పోలింగ్ 84.41శాతం నమోదు అయింది. బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,04,905 ఓట్లు ఉండగా, 88,553 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 84.41 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..ఇల్లంతకుంట మండలంలో మొత్తం ఓటర్లు 35,932 మంది ఉండగా, 30,584 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.12శాతం నమోదు అయింది.బోయినపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 30,505 మంది ఉండగా, 25,858మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.77 శాతం నమోదు అయింది.తంగళ్ళపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 38,468 మంది ఉండగా, 32,111 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.47శాతం నమోదు అయింది.గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. ఇల్లంతకుంట, బోయినపల్లి, తంగళ్ళపల్లి మండలాల్లో మొత్తం 195 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఉపసర్పంచ్ లను ఎన్నుకున్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు పక డ్బందిగా చర్యలు తీసుకున్నారు.




# వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. ఇల్లంతకుంట, బోయినపల్లి, తంగళ్ళపల్లి మండలాల్లో మొత్తం 195 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పరిశీలనలో డీపీఓ షరీఫుద్దిన్, ఈడీఎం శ్రీనివాస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితేనిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) అమలులో ఉందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు . ఎన్నికలలో గెలిచిన అభ్యర్థుల వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు,బైక్ ర్యాలీలు,డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు.ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు



# ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్ పరిశీలన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో విడత ఎన్నికల్లో భాగంగా పలు ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు.ఇల్లంతకుంట మండలములోని వల్లంపట్ల పాఠశాలలో ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సందర్శించారు.అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరిశీలనలో ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు,జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, ఎంపీడీఓలు శశికళ,లక్ష్మీ నారాయణ అధికారులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నీరుకుళ్ళ సర్పంచ్ అభ్యర్థి తడక నీరజా శ్రీనివాస్ గెలుపు తథ్యం

**తెలంగాణ ఉద్యమ నేత కత్తెరపల్లి దామోదర్**

డిసెంబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ఆదివారం ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి శ్రీమతి తడక నీరజశ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ ఉద్యమ నేత గ్రామ ఎన్నికల ఇన్చార్జి కత్తెరపల్లి దామోదర్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తడక నీరజ శ్రీనివాస్ ను గెలిపిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వంగేటి వేణు, ఈసంపల్లి కరుణాకర్ మండ సంజయ్ గౌడ్, కాకాణి శ్రీధర్, గుర్రపు రవికుమార్ తుప్పరి రమేష్, ఆర్ష మధుకర్, కావాటి రాజు శేఖర్, ప్రవీణ్, రామస్వామి, ఉప్పలయ్య, యువజన నాయకులు వార్డ్ మెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొని ప్రచారం చేయడం జరిగింది.

# వరద బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే నాయిని

**సుమారు 2000 కుటుంబాలకు రేషన్ సరుకుల పంపిణ**

అక్టోబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో తీవ్రంగా దెబ్బతిన్న వరద బాధిత కుటుంబాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రేషన్ సరుకులు పంపిణీ చేశారు. వరదల వల్ల ఇళ్ళు, జీవనోపాధి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2000 కుటుంబాలకు అవసరమైన రేషన్ సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 11వ డివిజన్‌లో జరిగిన పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వరదల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లిన సుమారు 500 కుటుంబాలకు రేషన్ సరుకులు స్వయంగా అందజేశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకొని, ప్రభుత్వం మరియు తమ వంతు సహాయం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. వరదల నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు సహాయ చర్యలు చేపట్టినప్పటికీ, అది సరిపోదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా నెస్ స్టీల్ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపి, వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తమ వంతు సహాయం అందించాలని కోరారు. ఈ చొరవకు స్పందించిన నెస్ స్టీల్ సంస్థ సహకారంతో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, అదనపు సహాయం అందించాలనే ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే రానున్న రోజుల్లో భారీ వర్షాల కారణంగా మళ్లీ నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి వంటి చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు రెడ్డి , నెస్ స్టీల్ సంస్థ ప్రతినిధులు బోస్కో,ఇన్నారెడ్డి , స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు సంగీత్, నాయకులు కమల్, సమద్, ఝాన్సీ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# గట్టికల్లు గ్రామ సర్పంచ్ చెవ్వ హేమలత కాశి విజయ దుందుభి

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 14

మండలం గట్టుకల్ గ్రామంలోని చెవ్వ హేమలత కాశీనాథం ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన చెవు హేమలత బిఆర్ఎస్ అభ్యర్థి పై గణ విజయం సాధించి గట్టికల్లు గ్రామ ప్రజలకు ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆశీర్వాదంతో అభివృద్ధి చేసి జిల్లాలోనే నెంబర్ వన్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాకు ఇంతటి బాధ్యతను అప్పజెప్పిన గట్టిగల్లు గ్రామ ప్రజలకు సదా రుణపడి ఉంటానని అలాగే వారి అమూల్యమైన ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొండాపురం గ్రామ సర్పంచ్ కనుకుట్ల మంజుల అశోక్ గెలుపు

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 14

రాయపర్తి మండలం కొండపురం గ్రామానికి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గం అభ్యర్థి కనుకుట్ల మంజుల అశోక్ ముదిరాజు బి ఆర్ఎస్ అభ్యర్థి చిర్రా దేవేంద్ర పోటీలో పాల్గొనగా వారి మీద భారీ మెజారిటీతో కనుకుంట్ల మంజుల అశోక్ విజయం సాధించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సారథ్యంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేసుకుంటున్నాను.ఇట్టి విజయాన్ని అందించిన కొండాపురం గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ నన్ను ఇంత మెజారిటీ అందించి సర్పంచి పదవిపై కూర్చోబెట్టినందుకు అదే నమ్మకంతో కొండపురాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలియజేశారు.

# తొమ్మిదవ రోజుకు చేరిన మహాభారత ప్రవచన మహా యజ్ఞం







**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**

జిల్లాకేంద్రం కరీంనగర్ రోడ్ లోని రెడ్డికన్వెన్షన్ హాల్లో జరుగుతున్న నవాహ్నిక మహాభారత ప్రవచన మహా యజ్ఞం ఆదివారంతో 9వ రోజు చేరింది. ఆదివారం నాడు లక్ష్మి ృ నరసింహస్వామి కళ్యాణంతో వైభవో పేతంగా ముగిసింది. శృంగేరి శారదా పీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి, , బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి గారిచే అద్భు తంగా సాగిపోతున్న ఈ ప్రవచన జ్ఞాన యజ్ఞం కు వచ్చే భక్తులు రోజురోజుకు పెరిగిపోవడం వల్ల కన్వెన్షన్ హాల్ కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులందరికీ నిర్వాహకులు ఎలాంటి అసౌకర్యం కలకుండా చూస్తున్నారు. ఉదయం అల్పాహారం,పగలు భోజనం, వచ్చిన భక్తులందరికీ, అందిస్తున్నారు. ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక పండితులు శ్రీ మాన్ నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక గారు ప్రవచన యజ్ఞం నడిపిస్తున్న బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి గారిని సన్మానించారు. సంతోష్ శాస్త్రి గారు వేణుగోపాల ఆచార్య కౌశి క గారిని ఘనంగా సన్మానించారు.ప్రతిరోజు జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో 75 మంది సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొని సేవలు అందిస్తున్నారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్, శీల శ్రీనివాస్, మార కైలాసం కోటగిరి శ్రవణ్ కుమార్, బోనగిరి రామనారాయణ, ముసిపట్ల దేవేందర్, జిల్లా ప్రభాకర్,నూనె కుమార్, మార రాజేశం, ఎర్ర అశోక్, క్యాస శేఖర్, కే ఎల్ గ్రూప్స్ అధినేత కొండ లక్ష్మణ్, మరియు, టీవీ సూర్యం,గీతా భవన్ కార్యదర్శి పాంపట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం ,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కముటాల శ్రీనివాస్, డాక్టర్ తీ. శంకర్.డాక్టర్ వెంకట్రాజిరెడ్డి.డాక్టర్ నరహరి.డాక్టర్ విశ్వ భారతి, డాక్టర్ ఎల్లాల శ్రీనివాస రెడ్డి,శాస్త్రి గారిని సన్మానించి ప్రసాదం అందుకున్నారు. భక్తులతో రెడ్డి ఫంక్షన్ హాల్ పరిసరాలుకిక్కిరిసిపోయాయి. అనంతరం జరిగిన అన్న ప్రసాదం కార్యక్రమంలో 2000 వేల మంది పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ఒలింపియాడ్ 2025 ప్రతిభా పరీక్ష

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**






జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 22నా జాతీయ గణిత దినోత్స వంనీ పురస్కరించుకొని విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడం ఆలోచనా శక్తిని అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఆదివారం రోజు జ్యోతి మాథెమాటిక్స్ ఒలింపియాడ్2025 జే ఎంఓ 2025 పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షకు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల నుండి సుమారు 2173 మంది విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు.ఈ గణిత పరీక్షను విద్యార్థుల సమస్య పరిష్కార సామర్థం, లాజికల్ థింకింగ్, విశ్లేషణాత్మక ఆలోచన, వేగం మరియు ఖచ్చితత్వాన్ని అంచనా వేసే విధంగా రూపొందించారు. గణితం కేవలం పాఠ్యాంశమే కాకుండా, రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపించే కీలకమైన విద్యావిషయమని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.పరీక్షలో ప్రతిభ కనబరిచిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 22 డిసెంబర్ 2025 న నగదు బహుమతులు క్యాష్ ప్రైజ్ అందజేయనున్నారు. అలాగే తదుపరి ఐదు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సా హక బహుమతులు కన్సో లేసాన్ ప్రైజ్ అందజేయనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో గణితంపై ఉన్న భయం తొలగి, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు పోటీ స్ఫూర్తి, విశ్లేషణ నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు గారు పేర్కొన్నారు. గణితం విద్యార్థుల భవిష్యత్తు పోటీ పరీక్షలకు బలమైన పునాది వేస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు గారు, శ్రీధర్ రావు, మోనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీలు నిషేధం

### కొన్నసాగుతున్న ఓట్ల లెక్కింపు పక్రియ

### గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లాలో నిర్వహించిన రెండవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ప్రస్తుతం కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు గ్రామాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అనవసరంగా గుంపులు చేరకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, ఎలాంటి గొడవలకు తావు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు.సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ మూడవ విడత పూర్తయ్యే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి ఎం)అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. గెలిచిన అభ్యర్థులు విజయోత్స వ ర్యాలీలు ,బాణసంచా కాల్చడం, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు.



# ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటే ఆయుధం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ప్రజాస్వామ్యం బలోపేతానికి ఓటే ఆయు దమని మాజీ మంత్రి రాజేశం గౌడ్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా అంతర్గాం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆదివారం మాజీ మంత్రి వర్యులు, తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి శ్యామలాదేవి కూడా ఓటు హక్కును వినియోగించారు.ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్ మాట్లాడుతూ,"ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది" అని అన్నారు. గ్రామపంచాయతీ నుంచి జిల్లా పరిషత్ వరకు ప్రజాప్రతినిధులు ఎన్నిక కావడం ద్వారా మాత్రమే కేంద్ర నిధులు సమర్థవంతంగా వినియోగించబడతాయని, తద్వారా గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని జి. రాజేశం గౌడ్ స్పష్టం చేశారు.

జగిత్యాల వార్త

# ప్రశాంతంగా రెండవ విడత సర్పంచ్ ఎన్నికలు

### -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లాలో రెండవ విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదివారం తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న జాబితా పూర్, లక్ష్మీ ృ పూర్, పొలస గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షి స్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారుల కు మరియు సిబ్బందికి ఎస్పీ గారు భద్రత పరమైన పలు సూచనలు చేశారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు, దివ్యాంగులకు పోలీసుల సహాయం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది. ఓటు వేసేందుకు వచ్చే వృద్ధులు, వికలాంగులకు పోలీసు సిబ్బంది తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. వృద్ధులు ఓటు వేయడానికి రాగా వీల్ చైర్ కూర్చోబెట్టుకొని పోలీస్ సిబ్బంది అందిస్తున్న సహాయ సహకారాల పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ చిత్ర కళా ప్రదర్శనలో జగిత్యాల వాసి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలో ప్రతిష్టాత్మకంగా ఆదివారం నిర్వహిస్తున్న జాతీయ స్థాయి చిత్ర కళా ప్రదర్శనలో జగిత్యాల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, చిత్రకారుడు బోగ అశోక్ పాల్గొని అతను వేసిన సహజ సిద్ధమైన పెయింటింగ్స్ ను ప్రదర్శించి పలువురి మన్ననలను పొందారు. ఈ చిత్ర కళా ప్రదర్శనలో పలు రాష్ట్రాలకు చెందిన చిత్రకారులు పాల్గొని వారి పెయింగ్స్ ను ప్రదర్శించారు. ఇలాంటి ఎగ్జిబిషన్ లు యువ చిత్రకారులకు ఎంతో దోహద పడతాయని అశోక్ తెలిపారు...

# ప్రశాంతంగా రెండవ విడత పోలింగ్

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త:





రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. తిమ్మాపూర్ మండలం తిమ్మాపూర్ పంచాయతీ పరిధిలోని జోగయ్య పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, రామకృష్ణ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఆదివారం కలెక్టర్ సందర్శించారు. చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, గన్నేరువరం మండలం గుండ్లపల్లి లోని శ్రీరామకృష్ణ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆయా కేంద్రాల్లో అప్పటివరకు నమోదైన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్ లో నమోదు చేయాలనీ రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. క్యూలైన్లు పోలింగ్ కేంద్రాలలోనికి కాకుండా, కేంద్రం బయటే ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ గురించి బి.ఎల్.ఓలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్త పరచాలని ఆదేశించారు.మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు.

# అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ 2025కు అపూర్వ స్పందన




కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

గణితంతో విద్యార్థులకు మేధస్సు పెరుగుతుందని, ప్రతిభకు వన్నె తెస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన టువంటి అల్ఫోర్స్ మాథ్స్ ఒలంపియాడ్ 2025 టెస్ట్ నిర్వహణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు..ప్రారంభానికి ముందు వారు ప్రాం గణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.శ్రీనివాస రామానుజన్ భారతదేశ గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్తని,వారు చేసిన సేవలు చాలా చిరస్మరణీయమనీ, చారిత్రాత్మకమని కొనియాడారు. చిన్నతనం నుండే గణిత శాస్త్రంలో మక్కువ పెంచుకొని అద్భుతాలు సృష్టించినటువంటి గొప్ప శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని చెప్పారు.విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, వారు కనుగొన్నటువంటి పలు గణితంశాలను సమగ్రంగా విశ్లేషించాలని పెద్ద పోటీ పరీక్షలలో ఘన విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షి ంచారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల ఆరంభం నాటి నుండి శ్రీనివాస రామానుజన్ జ్ఞాపకార్థమై జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చక్కటి ప్రణాళికలతో తెలంగాణ వ్యాప్తంగా 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగినదని చెప్పారు.ఈ క్రమంలో నిర్వహించినటువంటి పరీక్షకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18,450 విద్యార్థులు హాజరైనారని చెప్పారు. పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఉంటాయని మొదటి 3 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.5000, 3000,2000 నగదు బహుమతులను ఇవ్వడంతో పాటు ప్రశంస పత్రాలను అతిథుల చేతుల మీదుగా ఈనెల 22న కరీంనగర్ లో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారుప్రతి సంవత్సరం నిర్వహింపబడే అతిపెద్ద గణిత పరీక్షకు అపూర్వ స్పందన లభించడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ప్రధానంగా వివిధ విద్యా సంస్థల వారు అందిస్తున్నటువంటి సహకారం చాలా ప్రశంసనీయమైనదని, ధన్యవాదాలు తెలియజేశారు వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారంపై ఆశతో కాదు.. అభివృద్ధికి కృషి చేస్తా

■ఓటేసి ఆశీర్వదించండి..

**అభివృద్ధికి బాటేయ్యండి**

■ఇందుర్తి సర్పంచ్ అభ్యర్థి సిరిపల్లి విజయ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తనకు అధికారంపై ఎలాంటి మక్కువ లేదని... గ్రామ అభివృద్ధి కోసమే తాను బరిలో ఉన్నానని, గ్రామ ప్రజలు అమూ ల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై ఆశీర్వ దించి... గ్రామ అభివృద్ధికి బాటలే య్యాలని ఓదెల మండలం ఇందుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి సిరిపల్లి విజయ ముక్తకంఠంతో కోరారు. తనను సర్పంచ్‌గా ఆశీర్వదిస్తే ఊరిలోని శివాలయంలో నిత్య దీపారాధన జరిగేలా చూస్తానని, గ్రామ సచివాలయాన్ని అదే స్థలంలో నిర్మిస్తానని, గ్రామ దేవత పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం చేపడుతానని, త్రాగు నీటి కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని, ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరిస్తానని, గ్రామంలోని నిరుద్యోగ యువకులు యుపిఎస్‌సి, గ్రూప్ 1, గూప్ 2 లాంటి పోటీ పరీక్షకు ప్రిపేర్ అయ్యేందుకు గ్రంథాలయం ఏర్పాటు చేయించి, అందులో అన్ని పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారు. ఎక్కడైతే అవసరం ఉన్న చోట కనీస రోడ్డు సౌకర్యం కల్పిస్తానని, గ్రామంలో ఎక్కడా చీకటి ఉండకుండా వీధి దీపాలను ఏర్పాటు చేయించి, నిరం తరం వెలిగేలా చర్యలు తీసుకుం టామన్నారు. ము రుగు కాల్వ లను ప్రతిరోజు శుభ్రం చే యించి, కాలువలు లేని ప్రాంతంలో కొత్తగా కాలు వల నిర్మాణం చేయిస్తామని అన్నారు. పేద బీద వారికి, బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతి అవకాశాన్ని అర్హులకు కేటాయించేందుకు పని చేస్తానని, గూడు లేని ప్రతి నిరుపేదకు ఇళ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు.

# కరీంనగర్ వార్త

## పచ్చనూరులో ఓటేసిన ఎమ్మెల్యే

### -కవ్వంపల్లి దంపతులు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



రెండవ దశ పంచాయతీ ఎన్నికల్లో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే స్వగ్రామం మానకొండూరు మండలంలోని పచ్చునూరులో సతీ సమేతంగా ఓటు వేశారు.తన సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధతో ఓటు వేసేందుకు ఉదయమే పచ్చునూరు చేరుకున్నారు.గ్రామంలోని హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో గల 9వ బూత్‌లో ఎమ్మెల్యే దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ గ్రామస్తులు పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఈ పంచాయతీ ఎన్నికల్లో సమర్థులను, సరైన వ్యక్తులను సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని ఆయన కోరారు.

## తిమ్మాపూర్ మండలంలో 84.84 శాతం పోలింగ్ నమోదు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

డిసెంబర్ 14రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం తిమ్మాపూర్ మండలంలోని 23 గ్రామలకు గాను మొత్తం 84.84 శాతం పోలింగ్ నమోదు. గ్రామాల వారిగా బాలయ్యపల్లిలో 86.60 శ్నాత,గొల్లపల్లి 87.35,ఇందిరానగర్ 88.02,జూగుండ్ల 85.54, కొత్తపల్లి 85.60,లక్ష్మీదేవిపల్లి 91.35,మహాత్మానగర్ 79.74,మక్తపల్లి 87.49,మల్లాపూర్ 86.99,మన్నెంపల్లి 86.81,మొగిలిపాలెం 85.00, నల్లగొండ 88.24,నర్సింగాపూర్ 90.10,నెదునూర్ 87.74,నుస్తులాపూర్ 85.59,పర్లపల్లి 83.23,పొలంపల్లి 89.28,పోరండ్ల 86.27,రామకృష్ణ కాలనీ 76.74,రామ్ హనుమాన్ నగర్ 85.37,రేణికుంట 88.12, తిమ్మాపూర్ 81.69,వచ్చునూర్‌లో 87.31 శ్నాత పోలింగ్ నమోదు అయినట్లు మండల ఎన్నికల అధికారి తెలిపారు.

## 27, 28న మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:



స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండవసారి రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్ అన్నారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు.. డిసెంబర్ 27, 28 తేదీలలో రాష్ట్రసాయి పోటీలను కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్నామని తెలిపారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చాట్ల శ్రీధర్, కార్యదర్శి నీలం సంజీవ్ మాట్లాడుతూ కరోనా అనంతరం ఆరోగ్యం పట్ల ప్రజలు నిరక్ష్యంల్ల పెరిగిపోయిందన్నారు. ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేసేందుకు నగర ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వరాల జ్యోతి, స్టేట్ ట్రెజరర్ డి లక్ష్మీ, జాయింట్ సెక్రటరీస్, లక్ష్మణ్ రావు, లక్ష్మి , జిల్లా ట్రెజరర్ కూడాల శిరీష్, అడ్వైజర్ వేముల లక్ష్మినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# అపరశబరిమలైలో...పావన పదునెట్టంబడి పడిపూజ..

### శరణుఘోషతో మారమ్రోగిన జమ్మికుంట..





**జమ్మికుంటప్రూజురాబాద్, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపరశబరిమలైగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం రాత్రి గూడెంగుట్ట పీఠాధిపతి గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమచార్యులు జమ్మికుంట ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామిల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణంలో పావన పదునెట్టంబడి పడిపూజ అత్యంత భక్తిశ్రద్ధలతో అశేశంగా తరలివచ్చిన భక్తజనం సమక్షంలో నాలుగు గంటల పాటు జరిగిన పడిపూజ " ఓం శ్రీ స్వామియే శరణు అయ్యప్ప " అన్న శరుణు ఘోషతో జమ్మికుంట పట్టణం మారుమ్రోగి పోయిపోయింది. గత 27 సంవత్సరాలుగా ప్రతియేట వేలాది మంది అయ్యప్ప స్వాములు మాలధారాలు స్వీకరించి 45రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో దాతల సహాకారంతో మహాఅన్నదాన కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. మడిపల్లి గ్రామానికి చెందిన ఓల్లాల దామోదర్ గురుస్వామి 18వ శబరియాత్ర సందర్బంగా ఏర్పాటు చేసిన ఈ మహాపడిపూజ కార్యక్రమానికి భారతదేశంలోనే నిత్యాజనగణమన కార్యక్రమాన్ని ఈ దేశానికి ఉదయం 8గంటలకే జమ్మికుంట పట్టణంలో 8 సంవత్సరాలు క్రితం ఇక్కడ సిఐగా పనిచేసిన పింగిలి ప్రశాంత్‌రెడ్డి ప్రస్తుతం ఎసిపి హోదాలో మహాపడిపూజ కార్యక్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక అభిషేకంలు నిర్వహించారు. జమ్మికుంట మండలంతో పాటు హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, చిట్యాల, మొగుళ్లపల్లి, వీణవంక పరిసర మండలాల నుండి అశేశంగా అయ్యప్ప స్వాములు తరలివచ్చారు. ఈ ఏడు ఆలయ ప్రాంగణంలో మొట్టమొదటి పడిపూజ కావడంతో ఆలయ ప్రాంగణాన్ని సప్త వర్ణాల పుష్పాలతో, విద్యుత్ దీపాల కాంతులతో దేదివ్యమానంగా అలంకరించారు. అశేశంగా తరలివచ్చిన అయ్యప్ప స్వాముల సమక్షంలో రాత్రి 7.30 గంటలకు ప్రారంభమైన పడిపూజ అర్ధరాత్రి 12.30వరకు కొనసాగింది. చక్రవర్తుల పురుషోత్తమచార్యులు, సిరిమల్లె జయేందర్ గురుస్వాముల ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలోని శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే తాంత్రిక పూజ విధానంలో మహాపడిపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్బంగా పురుషోత్తమచార్యులు మాట్లాడుతూ మూడు కోట్ల జీవరాసులలో మానవజన్మ అత్యంత పరిపూర్ణమైందని, దానిని అద్యాత్మిక భావనతో జోడించుకుని ముందుకు సాగుతే ఈ సృష్టి అంత నీకు వశమవుతుందని, దేవుడు, జీవుడు రెండు ఒకటేనని, జీవుల్లో దైవాన్ని గుర్తించినప్పుడు మానవజన్మ సార్ధకం అవుతుందన్నారు. ఈ ఆధునిక సమాజంలో ఉరుకుల, పరుగుల జీవితంలో అవసరానికి మించిన డబ్బు, బంగారం, వెండి బవంతులు, భూములు సంపాదను పోగు చేసుకునడంలో మనిషి లీనమైపోతున్నాడని తాను తిన్న పట్టెడు మెతుకులు జీర్ణించుకోలేని పరిస్థితుల్లో ఈ సంపదలు ఉన్న, లేకున్న ఒకటేనని పురుషోత్తమచార్యులు అయ్యప్ప భక్తసమాజానికి వివరించారు. ఎదుటివారిని గౌరవించి, మనకు చైతనైన సహాయం చేసినప్పుడే భగవంతుడు నిన్ను ఆశీర్వదిస్తాడని ఆయన అన్నారు. అయ్యప్ప దీక్షలు ప్రతి మనిషి జీవితంలో ఎన్నో మలుపులు తిప్పుతుందని, భగవంతునికి, సమాజానికి నిన్ను చేరువ చేస్తుందని ఈ సనాతన జీవితంలో మనిషికి పరిపూర్ణతనిచ్చేది అధ్యాత్మిక సంపదేనని పురుషోత్తమచార్యులు వివరించారు. అనంతరం ఎసిపి పింగిలి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ భారతగడ్డపై పుట్టిన ప్రతి బిడ్డ ఈ దేశానికి ఎదో ఒక మంచిపని చేయాలని, ఆ పని నలుగురికి ఉపయోగపడాలని, అది అధ్యాత్మికత ద్వారానే చేరువవుతుందని ఆయన అన్నారు. శాస్త్రోక్తంగా జరిగిన పడిపూజ కార్యక్రమంలో అర్ధరాత్రి రాత్రి 12గంటలకు 18 మొట్లకు పడిముట్టించడంతో అయ్యప్ప స్వాముల రణగోలలు స్వామియే శరణం అయ్యప్ప అన్న నినాదంతో దిక్కులు పిక్కటిల్లిపోయాయి. అనంతరం సిరిమల్లె జయేందర్ గురుస్వామి మెట్లకు మహా హారతి ఇచ్చి భక్తులకు అందింపజేసారు. 18వ శబరియాత్ర చేస్తున్న

దామోదర్ గురుస్వామికి కొబ్బరి ముక్క, గురుదండం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేల్ తంత్రి ప్రేమ్‌శర్మ, గురుస్వాములు మామిడాల మనోహర్ గురుస్వామి, అయిత శివప్రసాద్ గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ముప్కె వీరరాజు గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, సామాల ప్రతాప రెడ్డి గురుస్వామి, సంజీవరెడ్డి గురుస్వామి, సహార శ్రీనివాస్ గురుస్వామి, చిన్నింటి వెంకట్ రెడ్డి గురుస్వామి, ఒడువాల శ్రీదర్ గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, మయూర శ్రీనివాస్ గురుస్వామి, అశోక్ గురుస్వామి, మురళి గురుస్వామి, ఒగ్గు రమేష్ గురుస్వామిలతో పాటు వందలాది మంది మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. బెజ్జంకి సదాచారి గురుస్వామి ఆధ్వర్యంలో భజన పాటలు అబాలాగోబాలాన్ని సృష్టించాయి.

# అధికారంలో ఉన్న మన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.. అన్ని పథకాలు మన గడపలోకి వస్తాయి..

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్



**జమ్మికుంటప్రూజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17న మూడోవ దశలో జరుగనున్న పంచాయితీ ఎన్నికలలో భాగంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలంలోని వంతడుపుల, మల్లన్నపల్లి, రాచపల్లి గ్రామాలలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ నేతలు సుడిగాలిలా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో మహిళలు, పురుషులు మంగళహారతులతో స్వాగతం పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజలకు అర్హులైన పేదలందరికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మరో 10 ఏళ్ల పాటు రాష్ట్రంలో అందుతాయని, రేపు గ్రామాలలో జరుగుతున్న పంచాయితీ ఎన్నికలలో వార్డు మెంబర్ మొదలుకుని, సర్పంచ్ వరకు కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఒడితల ప్రణవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. పాలిచ్చే గేదెకు పచ్చిగడ్డివేస్తే.. మరిన్ని మంచిపాలు ఇస్తుందని ప్రజాపాలన కొనసాగిస్తున్న ప్రభుత్వానికి మరింత ప్రజాబలాన్ని చేకూరిస్తే.. రేపు రానున్న రోజుల్లో ప్రభుత్వం సంక్షేమ పథకాలు గడప గడపకు అందుతాయని ఒడితల ప్రణవ్ మల్లన్నపల్లి, రాచపల్లి, వంతుడుపుల గ్రామాల ప్రజలకు వివరించారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ



బలపర్చిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి వరదల నిధులు వస్తాయని ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం తప్ప.. ఏం చేయడంలేదని, అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో ఎమి అభివృద్ధి పనులు చేసాడో.. ప్రజలకు చూపించమనండి అంటూ ప్రణవ్ బాబు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన సమస్యలను రెండు సంవత్సరాలుగా పరిష్కరిస్తు వస్తుందని పనులకు నిధులు కేటాయిస్తున్నామని ఆయన అన్నారు. నాడు ఎమ్మెల్యే ఎన్నికలలో నియోజకవర్గంలో నేను ఓడిన.. నేను గెలిచిన నేను ప్రజల నీడల్లోనే ఉంటానని, మీకు హామీ ఇచ్చాను.. కడదాక కట్టుబడి ఉంటాను అంటూ ప్రణవ్ ప్రజలకు గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మీకు మరింత సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లదకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



# పంచాయితీ ఎన్నికల్లో.. ఈటల సుడిగాలి ప్రచారం.. గ్రామాలో జోష్..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**





కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో మరో మూడు రోజుల్లో నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలోని గ్రామాలలో ఈ నెల 17న మూడో దశ పంచాయితీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ గత రెండు రోజులుగా గ్రామాలలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలోని నాగంపేట, బిజిగిరిషరీఫ్, విలాసాగర్, సైదాబాద్, జగ్గయ్యపల్లి, మాచనపల్లి, మడిపల్లి, శాలపల్లి ఇందిరానగర్ గ్రామపంచాయితీలలో బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి సుడిగాలిలా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్‌పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, పాలన సామర్ద్యంలేని ప్రభుత్వం నిధుల సాకుతో రాష్ట్రంలో సంక్షేమం వెనుకబడిపోయిందన్నారు. రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయితీలలో ఆలనపాలనలేక పంచాయితీలలో అభివృద్ధి పడకేసిందన్నారు. పంచాయితీల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం చిల్లి గవ్వ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో ఆర్టిసీ బస్సు ప్రయాణం తప్ప రాష్ట్రానికి ఒరెగిందేమిలేదన్నారు. భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులను గ్రామాలలో వార్డు మెంబర్ మొదలుకుని పంచాయితీ సర్పంచ్ వరకు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతానని ఈటల రాజేందర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. గత 25 సంవత్సరాలలో హుజురాబాద్ నియోజకవర్గంలోని పట్టణాలలో, గ్రామాలలో తాను చేసిన అభివృద్ధి తప్ప మరెక్కడ అభివృద్ధి పనులు కనిపించడంలేదని, ప్రభుత్వంతో పొరాడి నిదులు తీసుకువచ్చి అభివృద్ధి చేయవల్సిన నాయకులు కాలయాపన చేస్తూ రాజకీయంగా పబ్బం గడుపుతున్నారని ఈటల తీవ్రంగా దుయ్యబట్టారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన హుజురాబాద్ నియోజకవర్గంలో తనకు ఉన్న ప్రజాబలాన్ని ఎవరు అడ్డుకోలేరని, దానికి నిలువెత్తు దర్పణం కమలాపూర్ మండలంలో నిన్నగాక మొన్న జరిగిన స్థానిక ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ప్రజలు మరోసారి మాయమాటలకు, సెంటిమెంట్ మాటలకు మోసపోకుండా పనిచేసే అభ్యర్థులకు పట్టం కట్టలని ఈటల రాజేందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, బిజెపి అధికార ప్రతినిధి కంకణాల రామదేవి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, మంథెన సుమలత, సర్పంచ్ అభ్యర్థులు గట్టు హేమలత వీరన్న, కాసర్ల రాములు, గొరిగంటి శ్రీదర్, మహ్మద్ సోని, కవిడ కుమారస్వామి, రావుల సంపత్, కర్లపల్లి శ్రీనివాస్, కొడిగూటి ప్రవీణ్, నాయకులు నాయినేని తిరుపతి రావు, కొమ్ము అశోక్, పోడేటి అనిల్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈటల పర్యటనతో గ్రామాలలో బిజెపి అభ్యర్థులలో జోష్ పెరిగిపోయింది.

# కేంద్ర సంస్కరణల మధ్య సింగరేణి దారి ఎటు?

### ధర–నాణ్యతే మనుగడకు మూలం..
### కార్మిక సంక్షేమంతోనే భవిష్యత్.
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సింగరేణికి హెచ్చరికనా? దిశా నిర్దేశమా?

గోదావరిఖని, ప్రభాతవార్త:

బొగ్గు రంగంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సంస్కరణల నేపథ్యంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్‌పై చర్చ మళ్లీ ఊపందుకుంది. ఇకపై ప్రభుత్వ బొగ్గు సంస్థలు పూర్తిస్థాయి అంకితభావంతో, పోటీ సామర్థ్యంతో పనిచేస్తే తప్ప ఎవరూ వాటిని రక్షి ంచలేరని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సింగరేణికి హెచ్చరికగానే భావించాల్సి ఉంది. శనివారం సింగరేణి భవన్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన చేసిన సూచనలు!!సింగరేణి ప్రస్తుత పరిస్థితి, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్ దిశను స్పష్టంగా చూపిస్తున్నాయి.

### మారుతున్న బొగ్గు రంగం.. పెరుగుతున్న పోటీ

దేశ బొగ్గు రంగం వేగంగా మారుతోంది. ఒకప్పుడు ప్రభుత్వ రంగ సంస్థల ఆధిపత్యం ఉన్న ఈ రంగంలో ఇప్పుడు ప్రైవేట్ సంస్థల ప్రవేశం పెరుగుతోంది. వాణిజ్య బొగ్గు గనుల వేలాలు, దిగుమతి బొగ్గుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, పునరుత్పాదక ఇంధనంపై ప్రభుత్వాల దృష్టి!!ఇవన్నీ బొగ్గు రంగంపై ఒత్తిడి పెంచుతున్న అంశాలు. ఈ పరిస్థితుల్లో సింగరేణి లాంటి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కేవలం సంప్రదాయ విధానాలతో ముందుకెళ్లడం కష్టమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### సింగరేణి బలాలు.. బలహీనతలు...

సింగరేణి తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. వేల కోట్ల రూపాయల టర్నోవర్, లక్షల మంది ప్రత్యక్ష–పరోక్ష ఉపాధి, రాష్ట్ర విద్యుత్ రంగానికి కీలక ఇంధన సరఫరా ఇవి సంస్థ బలాలు. అదే సమయంలో ఉత్పత్తి వ్యయం పెరగడం, కొన్ని గనుల్లో నాణ్యత సమస్యలు, బొగ్గు ధరల పోటీలో వెనుకబడే పరిస్థితి సవాళ్లుగా మారాయి. కేంద్ర మంత్రి స్పష్టంగా చెప్పినట్లే, ఇకపై బొగ్గు విక్రయ ధరలు, నాణ్యతే సంస్థ మనుగడను నిర్ణయించబోతున్నాయి.

### ధరల తగ్గింపు.. సాధ్యమా?...

సింగరేణి ఉత్పత్తి ఖర్చు దేశంలోని ఇతర బొగ్గు సంస్థలతో పోలిస్తే ఎక్కువగా ఉండటం ఒక ప్రధాన సమస్య. భూగర్భ గనులు ఎక్కువగా ఉండటం, కార్మిక ఆధారిత విధానం, భద్రతా ప్రమాణాల ఖర్చులు.....ఈ పరిస్థితుల్లో ధరలు తగ్గించడం అంత సులువు కాదు. అయినా ఆధునిక సాంకేతికత వినియోగం, యంత్రాల సామర్థ్య పెంపు, మానవ వనరుల సమర్థ వినియోగం ద్వారా ఖర్చులను నియంత్రిస్తే కొంత మేరకు ధరల పోటీలో నిలబడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

### నాణ్యతే కీలకం.. వాషరీల పాత్ర

కిషన్‌రెడ్డి సూచించినట్లుగా వాషరీల ఏర్పాటు సింగరేణికి కీలక మలుపు కావచ్చు. బొగ్గు నాణ్యత మెరుగుపడితే విద్యుత్ సంస్థలకు లాభం, పర్యావరణ కాలుష్యం తగ్గింపు, మార్కెట్‌లో డిమాండ్ పెరుగుదల అన్ని ప్రయోజనాలు దక్కుతాయి. ఇప్పటికే కొన్ని వాషరీలు ఉన్నప్పటికీ, అవసరానికి సరిపోవడం లేదన్న విమర్శ ఉంది. డ్రై వాషరీల వంటి కొత్త సాంకేతికత అమలు చేస్తే నీటి వినియోగం తగ్గడంతో పాటు నాణ్యత పెరిగే అవకాశముంది. అయితే వీటికి భారీ పెట్టుబడులు అవసరం ...ఇది మరో సవాల్.

### కొత్త బొగ్గు బ్లాకులు.. జీవనాడి.

సింగరేణి భవిష్యత్‌కు కొత్త బొగ్గు బ్లాకుల సాధన అత్యంత కీలకం. ప్రస్తుతం ఉన్న గనుల్లో కొన్ని క్రమంగా ఖాళీ అవుతున్నాయి. కొత్త బ్లాకులు దక్కించుకోలేకపోతే ఉత్పత్తి తగ్గి ఆదాయం పడిపోతుంది. కేంద్ర–రాష్ట్ర సమన్వయంతో వాణిజ్య గనుల వేలాల్లో సింగరేణి చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో రాజకీయ, పరిపాలనా స్థాయిలో బలమైన చొరవ అవసరమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### కార్మిక సంక్షేమం.. రాజీపడే ప్రశ్నే కాదు.

సింగరేణి ప్రత్యేకత కార్మిక సంక్షేమమే. నూతన కార్మిక చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని కేంద్రమంత్రి సూచించడం ప్రాధాన్యత కలిగిన అంశం. ఉత్పాదకత పెంచాలి అంటే కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమంపై రాజీ పడకూడదన్నది యాజమాన్యానికి తెలిసిన నిజం. అయితే అదే సమయంలో మానవ వనరుల సమర్థ వినియోగం అవసరం. అధిక సిబ్బంది, తక్కువ ఉత్పాదకత వంటి ఆరోపణలు సంస్థపై ఉన్నాయి. వీటికి సమతుల్య పరిష్కారం అవసరం.

సమీక్ష సమావేశంలో సీఎండీ ఎన్.బలరాం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఆర్థిక పరిస్థితులు, భవిష్యత్ వ్యూహాలను వివరించారు. ఉత్పత్తి లక్ష్యాలు, పెట్టుబడి ప్రణాళికలు, వైవిధ్యీకరణ అవకాశాలపై చర్చ జరిగినట్టు సమాచారం. బొగ్గుతో పాటు విద్యుత్ ఉత్పత్తి, పునరుత్పాదక ఇంధన రంగంలో అడుగులు వేయడం వంటి అంశాలు సింగరేణి దీర్ఘకాల వ్యూహంలో భాగంగా మారే అవకాశముంది.మొత్తంగా చూస్తే సింగరేణి ఇప్పుడు మలుపు దశలో నిలిచింది. కేంద్ర సంస్కరణలు, మార్కెట్ పోటీ, పర్యావరణ ఒత్తిళ్లు!!ఈ మూడింటి మధ్య సంస్థ తన దారిని తానే నిర్మించుకోవాల్సిన పరిస్థితి. ధరలు తగ్గించడం, నాణ్యత పెంపు, కొత్త గనులు, కార్మిక సంక్షేమం!!ఇవన్నీ ఒకేసారి సాధించడం కఠినమైన పని. అయినా సరైన వ్యూహం, రాజకీయ సంకల్పం, యాజమాన్య–కార్మికుల సమన్వయం ఉంటే సింగరేణి ఈ సవాళ్లను అవకాశాలుగా మలచుకునే వీలుంది.సింగరేణి కేవలం ఒక సంస్థ కాదు.. తెలంగాణ ఆర్థిక, సామాజిక జీవితంతో ముడిపడిన వ్యవస్థ. అందుకే కేంద్రమంత్రి వ్యాఖ్యలు హెచ్చరిక మాత్రమే కాదు!!దిశానిర్దేశమని కూడా భావించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు తీసుకునే నిర్ణయాలే సింగరేణి రేపటి రూపాన్ని నిర్ణయించనున్నాయి..

## బిసిల తల రాతలు మారాలంటే బిసిల ఓట్లు బిసిలకే వేయాలి

### పెద్దపల్లి జిల్లా బిసి జెఎసి వైస్ చైర్మన్ కొండి సతీష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జనరల్ స్థానాల్లో నిలుచున్నా బిసి అభ్యర్థులను బిసిలు ఓటును వజ్రాయుధంలా చేసుకొని బిసిలకే వేసుకొని గెలిపించుకోవాలని పెద్దపల్లి బిసి జెఎసి వైస్ చైర్మన్ కొండి సతీష్ పిలుపునిచ్చారు. మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో 46 జనరల్ స్థానాల్లో 38 మంది బిసి అభ్యర్థులు గెలిచి ప్రభంజనం సృష్టించారని తెలిపారు. జనరల్ స్థానాల్లో బిసిలు ఎక్కువ మంది గెలిచినా జిల్లాలో పెద్దపల్లి మొదటి స్థానంలో ఉండగా, గద్వాల్ జిల్లా రెండో స్థానంలో ఉందని తెలిపారు. అత్యధిక స్థానంలో బిసిలను గెలిపించి పెద్దపల్లి గడ్డ ఉద్యమాల అడ్డాగా నిలిచిందన్నారు. బిసిల తలరాతలు మారాలంటే బిసిల ఓటు బిసిలకే వేసుకోవాలనే నినాదంతో బిసిలందరు ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించారు. జనరల్ అంటే అగ్రకులాలవే అనే భ్రమలో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో సైతం బిసి అభ్యర్థులు గెలిచేలా బిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జనరల్ స్థానాల్లో నిలబడ్డ బిసిలకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అండగా నిలబడి, తద్వారా బహుజన రాజ్యాధికారానికి బాటలు వేయాలని కొండి సతీష్ పేర్కొన్నారు.

## వృద్ధ ఓటరుతో మాట్లాడిన ఏసీపీ కృష్ణ

### పోలింగ్ కేంద్రం వద్ద మానవీయ దృశ్యం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ధర్మారం మండలం ఖిలా వనపర్తి పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చిన వృద్ధురాలితో పెద్దపల్లి ఎసిపి కృష్ణ వృద్దురాలుని ఆప్యాయంగా పలకరించి ఓటు వేసావా, పోలింగ్ కేంద్రంలోకి వెళ్ళడానికి పోలీస్ వారు సహాయం చేశారా... ఆరోగ్య పరిస్థితి బాగుందా అని మానవత్వంతో అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు సహాయంగా ఉంటారని, ప్రజలందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎసిపి కృష్ణ సూచించారు.

## పెద్దపల్లి వార్త

## ప్రజలతో మమేకమై ఓటర్లకు సహాయం పోలింగ్ కేంద్రాలలో పోలీసుల మానవీయత ప్రశంసనీయం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసుల మానవీయత ప్రశంసనీయంగా నిలిచింది. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులు, మహిళలు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు పోలీసులు సహాయం అందించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతతోపాటు ఓటర్లకు అవసరమైన మార్గ నిర్దేశం, భరోసా కల్పిస్తూ చేయూతనందించి వారు సురక్షి తంగా ఓటు వినియోగించకునేందుకు పూర్తి సహకారం అందించారు. పోలీసులు ప్రజలతో మమేకమయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష ్యంతో పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తూ మానవత్వం ప్రదర్శించారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన పెద్దపల్లి డిసిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





అంతర్గాం మండలం కుందనపల్లి, పెద్దంపేట్, ఎల్లంపల్లి, మూర్మూర్, గోలివాడ గ్రామాలలో పోలింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు పెద్దపల్లి డిసిపి భూక్య రాంరెడ్డి వివిధ పోలింగ్ కేంద్రాలను ఆదివారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది విధులు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై డిసిపి అధికారులతో సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసిపి వెంట గోదావరిఖని ఎసిపి మడత రమేష్, రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలున్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**సూర్యాపేట టౌన్, డిసెంబర్12, ప్రభాతవార్త:** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిబెతేల్ చర్చి పాస్టర్ తో కలిసి సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి ముందుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు .శత్రువుల పట్ల క్షమాగుణం కలిగి ఉండాలని యేసుక్రీస్తు సందేశం ఇచ్చారు అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి యండి ఫసియోద్దీన్ ముక్రం,మార్కెట్ సిబ్బంది, క్రిస్టియన్ సహోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో ఉత్కంఠభరితంగా ఎన్నికలు 77 శాతం పోలింగ్

మల్యాల, ప్రభాతవార్త



రెండో విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా మల్యాల మండలంలోనీ 19 గ్రామాలలో 77 శాతం పోలింగ్ నమోదయింది, ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా, ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకున్నారు, కాగా, మల్యాల, ముత్యంపేట లోని పోలింగ్ కేంద్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ , జగిత్యాల అడిషనల్ ఎస్పీ శేషాద్రి రెడ్డిలు పరిశీలించారు, మల్యాల మేజర్ పంచాయతీలో 16 వార్డులు ఉండగా, సర్పంచ్ స్థానానికి మూడు పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు



పోటీలో ఉండగా, ఇక్కడ పోలింగ్ ఉత్కంఠ భరితంగా సాగింది, ఉదయం కాస్త మందకోడిగా సాగిన పులి 9 తర్వాత పుంజుకుంది, ఓట్లు వేయడానికి ఓటర్లు జాతర లా రావడంతో అంగడి బజార్, గ్రామపంచాయతీ ,తాటిపల్లి రోడ్డు సంతలా మారడం తో ఓటర్ల రద్దీ, వాహన పార్కింగ్ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు,,మధ్యాహ్నం 1 దాటిన తర్వాత బూత్ ల వద్ద ఉన్న ఓటర్లకు ఓటు వేయడానికి అనుమతిచ్చారు, ఇదిలా ఉండగా పలుచోట్ల ఓటు వేయడానికి వృద్ధులు వికలాంగులు రావడంతో వారిని ఓటు వేయడానికి సిబ్బంది సహకరించారు, తక్కలపల్లి గ్రామంలో అనేక మంది వృద్ధులను పంచాయతీ కార్యదర్శి వై, బాబు పోలింగ్ కేంద్రాలకు వృద్ధులను తీసుకెళ్లారు, ఇదిలా ఉండగా మల్యాల లో 74 శాతం ఓట్లు పోలేనట్లు అధికారులు తెలిపారు,

# చొప్పదండి వార్త




## ఉప సర్పంచ్ భార్యపై సర్పంచ్ భార్య గెలుపు ,,!

మల్యాల, ప్రభాతవార్త



ఆ గ్రామంలో నిన్నటి వరకు తాజా మాజీ సర్పంచ్ , ఉప సర్పంచ్ లు గా కొనసాగగా, రిజర్వేషన్ అనుకూలించక పోవడంతో మళ్లీ వారిద్దరే ఎన్నికల రంగంలో తలపడ్డారు, అయితే ఈసారి వారి సతీమణులను ఎన్నికల రంగంలో దింపగా, ఉప సర్పంచ్ భార్యపై సర్పంచ్ భార్య విజయం సాధించడం మండలం లో సంచలనం రేపింది, వివరాలలోకి వెళ్తే,,,మండలంలోని గొర్రె గుండం గ్రామం మహిళా జనరల్ స్థానంలో సర్పంచ్ అభ్యర్థి గా తాజా మాజీ సర్పంచ్ సుంకే లచ్చయ్య, తాజా మాజీ ఉప సర్పంచ్ అన్నం తిరుపతి లు పోటీపడి, వారు ఇద్దరు తమ సతీమణులను రంగంలో దింపగా, ఉపసర్పంచ్ తిరుపతి భార్య గంగవ్వ పై సర్పంచ్ లచ్చయ్య భార్య అంజలి (ఇండిపెండెంట్) 13 ఓట్ల మెజారిటీతో సర్పంచ్ గా గెలుపొందారు, మండలంలోని చిన్న గ్రామమైన గొర్రె గుండంలో 4 వార్డులు మాత్రమే ఉండగా, 261 మంది ఓటర్లు కు గాను.227 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు,

## మల్యాల మండలంలో సర్పంచ్ విజేతలు వీరే





















మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలో ఆదివారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు చెందిన ముత్యంపేట సర్పంచ్ గా దారం ఆదిరెడ్డి, గుడి పేట సర్పంచిగా ఇట్టి రెడ్డి శ్వేత, నూక పల్లి సర్పంచ్ గా చెవుల మద్ది శ్రీనివాస్, సర్వపూర్ సర్పంచ్ గా జంగిలి హనుమంతు, బి ఆర్ ఎస్ కు చెందిన పోతారం సర్పంచ్ కొండపలకల గోదాదేవి, బిజెపికి చెందిన రామన్నపేట సర్పంచిగా వకులాభరణం మోర్య, మద్దుట్ల సర్పంచ్ గా సంకుర్తి తిరుపతి, గొల్లపల్లి సర్పంచ్ గా గడ్డం నడిపి మల్లేశం, తక్కలపల్లి సర్పంచ్ గా చీకట్ల లత, ఇండిపెండెంట్ అభ్యర్థులు మేడంపల్లి సర్పంచ్ గా గాతం అంజయ్య, గొర్రె గుండం సర్పంచ్ సుంకే అంజలి గెలుపొందారు, మరి కొన్ని గ్రామాలలో రాత్రి పొద్దు పోయే వరకు కూడా కౌంటింగ్ జరుగుతున్నాయి,

## మంద అంజయ్యకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మంద అంజయ్యకు ఘనంగా సన్మానం చేశారు ఈ మేరకు కల్లెం రెడ్డిపల్లి కి చెందిన పలువురు వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వారు ఆయనను ఘనంగా శాలువాతో సన్మానం చేసి ఆయన చిత్రం కలిగిన చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు ఈ సందర్భంగా పలువురు వడ్డెర సామాజిక వర్గ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వడ్డెర సామాజిక వర్గానికి ఉపాధి అవకాశాలు చూస్తున్నారని ఆయన ఆ వర్గానికి అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు అందుకే ఆయన నివాసంలో సన్మానం చేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మంద చందు పలువురు వడ్డెర సామాజిక వర్గానికి చెందిన నాయకులు యువకులు పాల్గొన్నారు

## నేడే శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ వార్షికోత్సవ వేడుకలు


చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం 11వ వార్షికోత్సవానికి ముస్తాబు అయింది సోమవారం వార్షికోత్సవానికి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం అయ్యప్ప స్వామికి పంచామృత ఫల రస అష్టదశ ద్రవ్యాభిషేకం తీరువాధారణ సేవ పుష్పాభిషేకం మహా నైవేద్యం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అనంతరం సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ నిర్వహించేందుకు భారీ స్థాయిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేశారు స్వామి పోలోజు చలనచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలను నిర్వహిస్తున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప కృపకు పాత్రులు కావాలని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన కాసం వీరా రెడ్డి, పుల్లూరి పోచమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకొన్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆ గ్రామానికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలు తెలుసుకొన్నారు. ప్రగాఢ సానుభూతిని తెలిపి, మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, నాయకుడు కొమ్మిడి రాకేశ్ రెడ్డి, మాజీ సర్పంచులు పుల్లూరి కుమార్, మేకల ఎల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోమల్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థిని రవళి సురేందర్ రెడ్డి, సారయ్య, తిరుపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల విజయం పట్ల దుబాయ్ లో సంబరాలు

**మల్యాల , ప్రభాత వార్త**



రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మల్యాల మండలం లో పలువు రు పలువురు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల ఆదివారం దుబాయ్ షార్జాలోని కాంగ్రెస్ పార్టీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు, మండలంలోని ముత్యంపేట గ్రామ సర్పంచ్ గా సీనియర్ నాయకులు దారం ఆదిరెడ్డి తో పాటు పలువురు గ్రామ సర్పంచులుగా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందడం పట్ల వారు కేక్ కట్ చేసి స్వీట్లు సంబరాలు నిర్వహిస్తున్నారు, కరిదాములో కడువ సురేష్, బైరి మల్లేష్, కొంక మహేష్, నరేష్ ,మల్లేష్ పాల్గొన్నారు

## తిమ్మాపూర్ మండలంలో
# గెలుపొందిన సర్పంచ్‌లు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :







గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం జరిగిన రెండవ విడత ఎన్నికల్లో తిమ్మాపూర్ మండలంలోని 23 గ్రామాల వారిగా గెలుపొందిన సర్పంచుల వివరాలు. తిమ్మాపూర్ సర్పంచ్ గా గంకిడి లక్ష్మారెడ్డి, నుస్తులాపూర్ సర్పంచ్,తుమ్మనపల్లి సంధ్యా, బాలయ్యపల్లి సర్పంచ్ దుర్గం శ్రీనివాస్,గొల్లపల్లి సర్పంచ్ గా మల్లెత్తుల స్వరూప, ఇందిరానగర్ సర్పంచ్ గా ఆవుదుర్తి రామ కిషన్, జూగుండ్ల సర్పంచ్ గా పురం శ్వేత కిరణ్, కొత్తపల్లి సర్పంచ్ గా గోదారి శ్రీ బ. ా ంా ణి , లక్ష్మి ్రదే విపల్లి సర్పంచ్ నీలం చంద్రారెడ్డి, మహాత్మానగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, మక్తపల్లి సర్పంచ్ గా గాండ్ల శ్రీనివాస్, మల్లాపూర్ సర్పంచ్ గా మామిడి మమత, మన్నెంపల్లి సర్పంచ్ గా పొన్నం సునీత,మొగిలిపాలెం సర్పంచ్ గా తాట్ల తిరుపతి, నల్లగొండ సర్పంచ్ గా జింక మారుతి, నర్సింగాపూర్ సర్పంచ్ గా పేరుక రవి, నెదునూర్ సర్పంచ్ గా కనకం లక్ష్మి ్మ, పర్లపల్లి సర్పంచ్ గా సూరం స్వప్న, పొలంపల్లి సర్పంచ్ గా గుంటి లావణ్య, పొరండ్ల సర్పంచ్ గా అసోద శ్రీనివాస్, రామకృష్ణ కాలనీ సర్పంచ్ గా గుజ్జుల శ్వేత, రామ్ హనుమాన్ నగర్ సర్పంచ్ గా పిస్క సౌజన్య, రేణికుంట సర్పంచ్ గా ఎలుక ఆంజనే యులు, వచ్చునూర్ సర్పంచ్ గా బిల్లా సంతోష్ కుమార్ లు గెలుపొందినట్లు మండల ఎన్నికల అధికారి తెలిపారు.

# వేములవాడ వార్త

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:




మండలంలోని పల్లిమక్త గ్రామానికి చెందిన రోమాల పొచవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ముందుకు వచ్చింది. 25 కిలోల బియ్యంతో పాటు రూ. వెయ్యి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూషఅనిల్ కుమార్, ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు బాలరాజ్, నరేష్, ఆనందం, మాజీ సర్పంచ్ అనిల్ నందగిరి, రఘు, వంగల శ్రీనివాస్, బాబు, చంద్రయ్య,ఆనందం, పరశురాములు, అర్జున్ శివ, దేవయ్య, బాబు, రఫీక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన
# శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం

### -భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

చందుర్తి ప్రభాతవార్త:





చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి సంవత్సరం సట్టివారాలలో మల్లికార్జున స్వామిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకొని స్వామివారికి బోనాలు సమర్పించి పట్నాలు వేయడం ఆనవాయితీగా వస్తుంది, ఆలయ అర్చకులు తంబళ్ల భద్రయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి,భక్తులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ఈవో శ్రీనివాస్ భక్తులకు ఏర్పాట్లు చేశారు, ఒగ్గు పూజారులు ఆధ్వర్యంలో పట్నాలు వేసి వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు.

# కొడిమ్యాల గ్రామ పాలనకు
# కొత్త ఊపిరి

### -14 మంది వార్డ్ సభ్యుల ఎన్నిక పూర్తి

### -ఉప సర్పంచిగా గుర్రం నర్సయ్య

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల గ్రామ పంచాయతీలో ప్రజాస్వామ్య పండుగ ఉత్సాహంగా ముగిసింది. పంచాయతీ వార్డ్ సభ్యుల ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ లక్ష ్యంగా 14 మంది ప్రతినిధులు ప్రజల మద్దతుతో విజయం సాధించారు. ఎన్నికైన వార్డ్ సభ్యులుగా చిట్యాల సుమలత, చిట్టిపాక రమేష్, మ్యాక రమ, పర్లపెల్లి అఖిల్, రాపర్తి నర్సింగరావు, దుబ్బాక రాధ, చిలివేరి శ్రీనివాస్, రాచకొండ దివ్య, కొండ కృష్ణవేణి, గుర్రం నర్సయ్య, నార్ల సాయి, చొక్కాల మహేందర్, బోగ గౌతమి, జక్కుల రవి నిలిచారు. ఈ ఎన్నికలతో కొడిమ్యాల గ్రామ పంచాయతీకి పూర్తి స్థాయి ప్రతినిధిత్వం లభించిందని గ్రామ పెద్దలు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు సమిష్టిగా పనిచేసి గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు కూడా తమ ప్రతినిధులపై ఆశాభావం వ్యక్తం చేస్తూ, కొడిమ్యాల అభివృద్ధి దిశగా పాలన సాగాలని ఆకాంక్షి స్తున్నారు.

## కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు

### పంచాయతీ ఎన్నికల రెండో విడత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రెండు గ్రామాలు ఏకగ్రీవం కాగా మిగితా గ్రామాలకు ఆదివారం రోజున ఎన్నికలను నిర్వహించారు ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి అంతర్గాం చింతపల్లి రమ్య, చల్ గల్ జున్ను రాజేందర్ రెడ్డి, నర్సింగాపూర్ కుక్కునూరి వంశీ,కండపెల్లి బాలే రవి,జాబితాపూర్ పినిశెట్టి మహేష్, ధర్మారం పరమాల సుమలత మల్లేశం, లక్ష్మీ ్రపూర్ నల్ల కవిత స్వామి రెడ్డి, గుల్లపేట పడిగెల శంకర్ రెడ్డి, మోర పెల్లి కట్ట రాజేందర్, వెల్దుర్తి పల్లె లక్ష్మి ్మ, కల్లెడ చేతుకూరి గంగోత్రి పరశురాం, వడ్డెర కాలనీ కుంచపు గంగాధర్, తాటి పెల్లి బొలిశెట్టి గంగారెడ్డి, హైదర్పల్లి దారుకోట చంద్రశేఖర్, తకల్లపల్లి తక్కళ్ళపల్లి వడ్లూరి శంకరమ్మ, విజయం సాధించారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంత పల్లి సర్పంచ్ బాబు

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం అనంతపల్లి గ్రామ సర్పంచ్ గా నూతంగా ఎన్నికైన ( స్వతంత్ర అభ్యర్థి) చిలుక బాబు,వార్డు సభ్యులు అయితం లహరి,కంబాల లక్ష్మీ ్మ,బిఆర్ఎస్ నాయకులు ఐతం శంకరయ్య ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..నూతన పాలకవర్గానికి ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తామని నూతన పాలకవర్గ సభ్యులు తెలిపారు.



# మంథనిలో అందరినీ ఆకట్టుకుంటున్న మహాదేవ పిరమిడ్

రోజురోజుకు పెరుగుతున్న పిరమిడ్ ధ్యానులు

మంథని ప్రభాతవార్త;



ధ్యానం తో మానసిక ప్రశాంతత సిద్ధించడం తో పాటు అనేక రుగ్మతలు దూరం అవుతాయి ధ్యానం ప్రతి ఒక్కరు చేయవలసిన బాధ్యత నేటి తరం పైన ఉంది ధ్యానం చేయడానికి అనువుగా మంథని పట్టణంలో మహాదేవ పిరమిడ్ అందరికీ అందుబాటులో ఉండటంతో ఇక్కడ ధ్యానులు రోజురోజుకు పెరుగుతున్నారు. కొమురవెల్లి సునీత విజయకుమార్ దంపతులు ప్రజల సౌకర్యం కోసం వారి నివాసం పైన ప్రత్యేకంగా పిరమిడ్ ను ఏర్పాటు చేసి అందరికీ ధ్యానం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఇక్కడ రోజురోజుకు పిరమిడ్ ధ్యానం పైన మక్కువతో అనేకమంది మహిళలు ప్రతిరోజు ధ్యానం చేస్తూ మానసిక ప్రశాంతత పొందుతున్నారు. అదేవిధంగా ప్రతిరోజు ప్రత్యేక క్లాసులు ద్వారా కొమురవెల్లి సునీత విజయకుమార్ ధ్యానం చేసుకునే వారికి ధ్యానం పట్ల ఉండాల్సిన నియమ నిబంధనలు వివరించటం తో పాటు ధ్యాన జగత్తు మూలంగా సిద్ధించే జ్ఞానాన్ని ఆరోగ్య రహస్యాలను వివరిస్తున్నారు. అదేవిధంగా శాకాహార ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో శాకాహారం పైన మక్కువ కలిగించే విధంగా అవగాహన కలిగిస్తున్నారు. ఈ మహాదేవ్ పిరమిడ్ లో భగవద్గీత అధ్యాయాలు వివరించడంతో పాటు అనేక సనాతన ధర్మాల గురించి వివరిస్తారు. మహాదేవ పిరమిడ్ రోజురోజుకు అభివృద్ధి చెందుతుండడంతో ఇక్కడికి ధ్యానులు ప్రతినిత్యం వచ్చి ధ్యానం చేసుకుంటున్నారు. మంథని పట్టణంలో ఏర్పాటుచేసిన మహాదేవ పిరమిడ్ ద్వారా అనేకమంది ధ్యానులు మానసిక ప్రశాంతత తో పాటు అనేక రుగ్మతలకు దూరమవుతున్నారు. ఈ సందర్భంగా మహాదేవ పిరమిడ్ నిర్వాహకురాలు కొమురవెల్లి సునీత విజయకుమార్ మాట్లాడుతూ ధ్యానంతో అనేక సమస్యలు దూరం అవుతాయని ప్రతి ఒక్కరూ ధ్యానం అలవాటు చేసుకోవాలని అన్నారు. మంథని ప్రాంత ప్రజలకు అందుబాటులో తాము పిరమిడ్ ను నిర్మించామని దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని ధ్యాన సిద్ధి పొందాలని ఆమె కోరారు. ప్రతిరోజు ధ్యానం క్లాసులు నిర్వహించ బడుతాయని ధ్యానం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రానున్న రోజుల్లో అందరూ ధ్యాన జగతి లోకి రావడానికి తపంతు గా ప్రయత్నం చేస్తామన్నారు.




## జ్ఞాన మహా యజ్ఞాన్ని విజయవంతం చేయండి

లక్ష్మణ్ గురూజీ



**మంథని ప్రభాతవార్త;**డిసెంబర్ 21న కైలాసపురి కర్నూల్ వద్ద నిర్వహించే జ్ఞాన మహా యజ్ఞాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని చైతన్య జ్యోతి రథయాత్ర నిర్వాహకులు లక్ష్మణ్ గురూజీ అన్నారు. ఆదివారం మంథనికి చైతన్య జ్యోతి రథయాత్ర తో వచ్చిన ఆయన స్థానిక కొమురవెల్లి సునీత విజయకుమార్ పిరమిడ్ వద్ద చైతన్య జ్యోతిని ధ్యానులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 11న బ్రహ్మర్షి పత్రీజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభించిన చైతన్య జ్యోతి రెండు తెలుగు రాష్ట్రాల్లో పిరమిడ్ ధ్యానుల ను కలుసుకుంటూ నేడు మంథని కి రావడం జరిగిందని ఆయన అన్నారు. ఈ చైతన్య జ్యోతి డిసెంబర్ 21న కైలాసపురి కర్నూల్ కు చేరుకుంటుందని ఆయన అన్నారు కర్నూల్ లో నిర్వహించే జ్ఞాన మహా యజ్ఞంలో లక్షలాది మంది ధ్యానులు పాల్గొని ధ్యానం చేస్తారని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జ్ఞానసిద్ధిని పెంచుకోవాలన్నారు. ఇక్కడికి తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు ఉచితంగా వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం చైతన్య జ్యోతి రథంతో పట్టణంలోని ప్రధాన కూడలి బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పిరమిడ్ ధ్యానులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని మహాదేవ పిరమిడ్ నిర్వాహకులు కొమురవెల్లి సునీత విజయకుమార్ తోపాటు మంథని పిరమిడ్ ధ్యానులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త;



యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ జన్మదిన వేడుకలను ఆదివారం మండలంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుంజపడుగు, దుబ్బపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ కోసం కృషి చేస్తామన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకుడు సదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉదరి శంకర్, దుబ్బపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు తో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ పోరులో ప్రజల తీర్పు

ప్రజా ప్రభుత్వం వైపు రాష్ట్ర ప్రభుత్వం

అభివృద్ధి, సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్‌కు పట్టం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ



**ముత్తారం, ప్రభాతవార్త;** గ్రామ పంచాయతీ పోరులో ప్రజల తీర్పు... ప్రజా ప్రభుత్వం వైపే నిలిచిందని, ఇప్పటి వరకు 2వ విడతల్లో రాష్ట్రం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే ఘన విజయం సాధించారని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ఆదివారం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడారు. మంథని నియోజక వర్గంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు దిశా నిర్దేశంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక స్థానాల్లో గెలవడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం జనరంజకమైన పాలన అందిస్తూ, అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో దూసుకుపోవడం వల్లనే ముత్తారం మండలంలో 15 గ్రామ పంచాయతీలకు గాను 11 మంది కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలుపు తీరాలకు చేరారని అన్నారు. ఈ గెలుపు ప్రజల విజయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని నిర్ధారణ అయ్యిందని, ప్రతిపక్షాలు విమర్శలు, ఆరోపణలు చేసిన ప్రజలు మాత్రమే ప్రజా ప్రభుత్వానికే పెద్దపీట వేశారన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు.

## ప్రపంచ దేశాలే గర్వించదగ్గ యుగ పురుషుడు ఎన్టీఆర్

ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పు రాజన్న

పెద్దపల్లి, ప్రభాతవార్త;



ప్రపంచ దేశాలే గర్వించదగ్గ యుగ పురుషుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, పద్మ భూషణ్, పద్మశ్రీ, డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పు రాజన్న అన్నారు. అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘం, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి.జనార్దన్ ఆహ్వానం మేరకు హైదరాబాద్ ఫిల్మ్ నగర్ క్లబ్‌లో జరిగిన ఎన్టీఆర్ సజీవ చరిత్ర (1984 ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం ఆడియో రూపంలో) కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆడపడుచు, ఎంపీ, సీనియర్ రాజకీయ నాయకురాలు పురందేశ్వరి, తెలుగు సినీ నిర్మాత నందమూరి రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పు రాజన్న వారిని కలిసి పూలబొకే అందజేశారు. అనంతరం మాట్లాడుతూ చలనచిత్ర, రాజకీయ రంగాలలో అత్యున్నత శిఖరాలను అధిరోహించి తెలుగు నెల ఉన్నంత వరకు తనను గుండెల్లో పెట్టుకొని పూజించేలా మరణం లేని జనాన్ని పొందిన చిరస్మరణీయుడు, తెలుగుజాతి తెలుగు భాష గొప్పతనాన్ని ఖండాంతరాలకు చాటిచెప్పిన మహా నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన దార్శనిక నాయకత్వం, కళా ప్రతిభా, తెలుగు లక్ష్యాల పట్ల అంచలమైన భక్తి తెలుగువారి గుండెల్లో ఆయన జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఇంతటి మహోన్నతమైన అద్భుతమైన కార్యక్రమానికి తనను ఆహ్వానించిన అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి ప్రభాకర్, తాళ్ల కళ్యాణ్ తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పెద్దపల్లి డిసిపి



**పెద్దపల్లి, ప్రభాతవార్త;**2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం, అంతర్గాం, పాలకుర్తి, జూలపల్లి మం డలాల్లో పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి డిసిపి భూక్య రాంరెడ్డి ఆదివారం సందర్శించారు. పోలింగ్ ప్రక్రి యను పర్యవేక్షించి, ఎన్నికల అధికారులకు, పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ నుంచి పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపును పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సిసి కెమెరాలను స్థానిక ఠాణాకు అనుసంధానం చేశారు. ఎన్నికల సరళిని పర్యవేక్షి స్తున్న డిసిపి రాంరెడ్డి ఠాణా నుంచే పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. మండలంలోని సమస్యాత్మక కేంద్రాల్లో ముందస్తుగా భద్రతా బలగాలను మోహరించారు. గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలను తీయవద్దని పేర్కొన్నారు.

## క్రీస్తు బోధనలు అందరూ అనుసరించదగినవి



మంథని రూరల్ ప్రభాతవార్త;

యేసుక్రీస్తు బోధనలు అందరూ అనుసరించదగినవని మంథని మండలం ఆరెంద సర్పంచ్ జాడి రామస్వామి అన్నారు. ఆదివారం సీయోను ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో మంథని మండలం ఆరెంద గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మ పవిత్రమైనదని ఆయన పేర్కొన్నారు. అనంతరం మంథని మండలంమల్లారం, శాస్త్రులపల్లి గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించారు. క్రీస్తు జన్మదినం ప్రాముఖ్యతను గురించి తెలియపరుస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దూడ మహేశ్, అజ్మీరా దయారాజ్, మంథని మార్క్, సంఘ పెద్దలు అంకరి కుమార్ ఎంకే జోసఫ్ మంథని ప్రసాద్, అందె రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జూనియర్ కళాశాలలో స్క్రాప్ వస్తువుల వేలం

మంథని ప్రభాతవార్త;

మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుజూనియర్ కళాశాలలో వుడెన్, ఐరన్ స్క్రాప్ విరిగిన, పాడైపోయిన టేకు,ఐరన్ కుర్చీలు, అల్మారాలు, టేబుల్స్, బుక్స్ వేలం వేయడానికి సిద్ధంగా ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష తెలిపారు. ఆసక్తి గల కొనుగోలుదారులు సోమవారం ఉదయం 10 గంటలకు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోట ఉష కోరారు.

# కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు

పంచాయతీ ఎన్నికల రెండో విడత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

















జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రెండు గ్రామాలు ఏకగ్రీవం కాగా మిగితా గ్రామాలకు ఆదివారం రోజున ఎన్నికలను నిర్వహించారు ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి అంతర్గాం చింతపల్లి రమ్య, చల్ గల్ జున్ను రాజేందర్ రెడ్డి, నర్సింగాపూర్ కుక్కునూరి వంశీ,కండపెల్లి బాలే రవి,జాబితాపూర్ పినిశెట్టి మహేష్, ధర్మారం పరమాల సుమలత మల్లేశం, లక్ష్మీ మ్రపూర్ నల్ల కవిత స్వామి రెడ్డి, గుల్లపేట పడిగెల శంకర్ రెడ్డి, మోర పెల్లి కట్ట రాజేందర్, వెల్దుర్తి పల్లె లక్ష్మి మ్ర, కల్లెడ చేతుకూరి గంగోత్రి పరశురాం, వడ్డెర కాలనీ కుంచపు గంగాధర్, తాటి పెల్లి బొలిశెట్టి గంగారెడ్డి, హైదర్పల్లి దారుకోట చంద్రశేఖర్, తకల్లపల్లి తక్కళ్ళపల్లి వడ్లూరి శంకరమ్మ, విజయం సాధించారు

# ధర్మపురి వార్త



## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

### శ్రీరాములపల్లి సర్పంచ్ అభ్యర్థి సల్లూరి శోభన్ గౌడ్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆశీర్వదించి సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచుతానని గొల్లపల్లి మండలంలోని ఇబ్రహీం నగర్ (శ్రీరాముల పల్లె) సర్పంచ్ అభ్యర్థి సల్లూరి శోభన్ గౌడ్ అన్నారు. ప్రతిరోజు ఇంటింటా ప్రచ్నార నిర్వహిస్తూ అందరి కన్నా ముందంజలో ఉన్నారు. యువకుల సహ కారంతో ప్రజలతో మమేకమై ఇంటింటా తిరుగుతున్నారు. బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అవకాశం కల్పించాలని యువత తలుచుకుంటే కానిది లేదని గ్రామ అభివృద్ధి కావాలంటే యువతకు అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.అవకాశం కల్పించి గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉంటూ గ్రామంలో మోలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని గ్రామ అభివృద్ధికి పాటుపడుతనన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు, గ్రంథాలయం ఏర్పాటు యువత కోసం క్రీడా మైదానం, రైతులకు ఐ కెపి సెంటర్ ఆధునికీకరించటం తో పాటు గ్రామ ప్రజలకు అందరికీ ప్రతి నిత్యం అందుబాటులో ఉంటూ వీధి లైట్లు పారిశుధ్యం మరియు గ్రామానికి చెందిన మోలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కృషి చేస్తానని బాలికల వృద్ధిని ప్రోత్సహించటం ప్రభ్నుత్వ సర్పంచ్ కు ఇచ్చే గౌరవవేతనాన్ని జనవరి నుండి జన్మించే ప్రతి ఆడబిడ్డ పేరునా బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తానని యువతకు అవకాశం కల్పించి బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## బుగ్గారం మండల కేంద్రంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచారం

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంలో ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తూడిచర్ల శంకర్ కు మరియు మండలంలోని పలు గ్రామాల బి ఆర్ ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్థానిక బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో సహకారంతోనే బుగ్గారం గ్రామం అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు. మండలంలోని గ్రామాల అభివృద్ధి ఎంతో జరిగిందని, సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుగ్గారం లోమల్లీ గ్రామం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తూడిచర్ల శంకర్ ను బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ అభ్యర్థులకు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దర్శించుకున్న మాజీ మంత్రి, ఆర్టీసి డిపో మేనేజర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దొంగ మల్లన్న జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాలా ఆర్ టి సి డిపో మేనేజర్ కల్పన స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు బోనం తీసి ఆలయ ప్రాంగణంలో పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. 36వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు వివిధ సేవా టికెట్ల ద్వారా లక్ష ఇరవై ఏడు వేల రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ ఫౌండర్ ట్రస్ట్ కొండూరు శాంతయ్య, ఈవో ముద్దం విక్రమ్ గౌడ్ తెలిపారు. సీఐ రామ్ నర్సింహారెడ్డి పర్యవేక్షించారు. ఎస్సైలు ఎం కృష్ణ సాగర్ రెడ్డి పోలీస్ సిబ్బంది, వివిధ విభాగాల సిబ్బంది పేడివేల్లి నరసయ్య, రాజేందర్, గంగాధర్, రవీందర్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దంపతులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా తన స్వంత గ్రామం అంతర్గంలో జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా. సంజయ్ కుమార్ రాధిక టు హక్కు వినియోగించుకున్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దొంగ మల్లన్న జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం మల్లన్న పేటలోని దొంగ మల్లన్న స్వామి ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పూజారులు సాదర స్వాగతం పలికారు అనంతరం అర్చకులు రాజేంద్ర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఆవరణలో బంగారం(బెల్లం)తో తులాభారం వేసి ఆవులకు తినిపించి భక్తులకు పంచిపెట్టారు. అనంతరం మల్లన్న పేటలో సర్పంచ్ అభ్యర్థి సిద్దంకి లక్ష్మి మ్ర మల్లారెడ్డి కి మద్దతుగా గ్రామంలో ప్రచ్నార నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాం లోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.మాజీ సర్పంచ్ నేరెళ్ల గంగరెడ్డి,ఫాక్స్ చైర్మన్ గందే వెంకట మాధవరావు, మాజీ ఎంపిటిసి లు గోస్కుల రాజన్న, భీమ సత్తయ్య, బిఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు అవారి చందు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి విజయ్,నాయకులు సిద్ధెంకి మల్లారెడ్డి ,కడమండ వెంకట,గట్ల సత్తయ్య,మల్లిఖార్జున స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు లంబ లస్మయ్య,ఆవారి లచ్చన్న,మామిడిపెల్లి రాజేందర్,చిట్టి తదితరులు పాల్గొన్నారు

# రెండో విడతలో 84.15 శాతం పోలింగ్ నమోదు

◆జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

◆రెండవ దశ పోలింగ్ సరళిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత 84.15 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధర్మారం మండలంలోని జడ్పిహెచ్ఎస్ దొంగతుర్తి, జడ్పిహెచ్ఎస్ మేడారం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ధర్మారం, జడ్పిహెచ్ఎస్ ధర్మారం, పాలకుర్తి మండలంలోని జడ్పిహెచ్ఎస్ కుక్కల గూడూరు, జడ్పిహెచ్ఎస్ ఈసాల తక్కలపల్లి, జడ్పిహెచ్ఎస్ పాలకుర్తి, జడ్పిహెచ్ఎస్ బసంత్ నగర్‌లోని పోలింగ్ కేంద్రాలను, అంతర్గాం మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల ఆన్‌లైన్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత ఎన్నికలు జరుగుతున్న 4 మండలాల పరిధిలో



84.15శాతం వరకు పోలింగ్ నమోదైందని, 94 వేల 807 మంది ఓటర్లు తమ ఓటు హక్కు పంచాయతీ ఎన్నికల్లో వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. రిసెప్షన్ కౌంటర్ లో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎంపీడీవోలకు సూచించారు. ఎన్నికల రిపోర్టింగ్ సకాలంలో అందించాలని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఎన్నికల్లో ప్రతి అంశం పారదర్శకంగా జరగాలని, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో నరేందర్, పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య, తాహసిల్దార్లు శ్రీనివాస్, సునీత, ఎంపీడీవోలు ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం..

-ప్రజలు ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

-హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాం గ్రెస్ రెండేళ్ల క్రితం ప్రభుత్వం ఏర్పాటు చేసి ఇచ్చిన హామీలు శాపాలుగా మారాయని, కాం గ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి శూన్య మని హుజురాబాద్ నియోజ కవర్గ బిఆర్ఎస్ శాసన సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆదివారం కరీం నగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఆయన ఇంటింటా ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి వసూళ్లకు పాల్పడుతూ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. గడిచిన రెండేళ్ల కాలంలో అభివృద్ధి అటకెక్కిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి రైతులకు కనీసం యూరియా బస్తా కూడా అందించకఉండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అనాడు కేసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, రైతులు రాజు చేసి చూపించాడని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తర్వాత రైతులను నడిరోడ్డున నిలబెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ఒకవైపు రాష్ట్రంలో పాఠశాల చిన్నారులు అస్వస్థతకు గురి అయితే విద్యాశాఖ తన దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి వందల కోట్లు పెట్టి ఆటలు ఆడుకుంటున్నాడని ఎద్దేవ చేసారు. రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్‌కు ఓటు ఎందుకు వేశామని ఇప్పుడు బాధపడుతున్నారన్నారు. కేసిఆర్ తెలంగాణ ప్రజలకు ముందుగానే చెప్పాడని మోసపోతే గోసపడుతామని చెప్పింది.. ఈ రోజు అక్షర సత్యమైందన్నారు. కాంగ్రెస్‌కు మొదటి విడత ఫలితాలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రానున్న మూడో విడుతలో ప్రజలు తమ ఓటుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

### హుజురాబాద్‌లో ఈటలకు బిగ్ షాక్...

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో బిజెపి పార్టీకి మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ వీరాభిమాని శివకుమార్, పలువురు బిజెపి కార్యకర్తలు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని బిజెపి పట్టణ యువజన నాయకులు శివకుమార్ సహా పలువురు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీలోనే సాధ్యమని, యువ నాయకుడిగా బిఆర్ఎస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వెంట తాము నడుస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని శివకుమార్ తెలిపారు.

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

-మహిళలు,యువత ఓట్లే లక్ష్యంగా అభ్యర్థుల ప్రచారం

-ఓటుకు నోటు,మద్యం పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల మూడవ విడత ఎన్నికలు ఈ నెల 17 వ తేదీన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో అభ్యర్థులు ఎవరికి వారు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. గొల్లపల్లి మండలంలో 27 గ్రామపంచాయతీలకు జనరల్ స్థానాలు 14, బిసి 7, ఎస్సీ 6 కేటాయించారు. 27 సర్పంచ్ లు, 246 వార్డు సభ్యులు ఉండగా 33 వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యాయి 99 మంది సర్పంచ్ అభ్యర్థులు, 246 వార్డు సభ్యులకు ఏకగ్రీవం అనంతరం మిగిలిన 213 వార్డు సభ్యులకు 529 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ కి చెందిన అభ్యర్థులను గెలిపించాలంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రచార నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీలకు నిధులు అందించేది కేంద్ర ప్రభుత్వమే అంటూ గ్రామాల అభివృద్ధి బిజెపి తోటె సాధ్యమంటూ బిజెపి సర్పంచ్ అభ్యర్థులు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని చూపించుకుంటూ గత పది సంవత్సరాల కాలంలోనే గ్రామాల అభివృద్ధి చెందాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలపరచడం లేదని వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కొన్ని గ్రామాలలో అధికార పార్టీకి చెందిన రెబల్ అభ్యర్థులు సైతం తమను గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో దిగిన సర్పంచ్ అభ్యర్థులు తాము చేసిన సామాజిక సేవలను గుర్తు చేస్తూ అవకాశం ఇస్తే ఇంకా అభివృద్ధి చేస్తామంటూ ముందుకు వెళ్తున్నారు. కాగా అధికారి పార్టీ నాయకులకు రెబల్స్ బెడద వెంటాడుతోంది. అధికార, ప్రతి పక్ష పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు ఎవరికి వారు తమదే గెలుపు అంటూ ధీమా వ్యక్తం చేస్తూ తమదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్ల ను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఎవరి భవితవ్యం ఏమిటో 17 వ తేదీన తెలియనుంది.

### జనరల్ స్థానాలలో తీవ్ర పోటీ

ఓటుకు నోటు ఏరులై పారుతున్న మద్యం జనరల్ స్థానాలలో అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రం కావడంతో డబ్బు, మద్యం పంపకాల జాతర కొనసాగుతుంది ఓటుకు వెయ్యి నుండి మూడు వేల వరకు పంపిణీ చేయడానికి అభ్యర్థులు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇక మద్యమైతే క్వార్టర్ పంపిణీ పాతదైపోయి హాఫ్ నుండి ఫుల్ బాటిల్ వరకు ఓటర్లకు ఇంటింటికి వెళ్లి ముట్ట చెబుతున్నారు. యువకులకు, కుల సంఘాల సభ్యులకు చికెన్ మద్యం తో దావతులు ఏర్పాటు చేస్తున్నారు. మహిళలకు కూల్ డ్రింకులు పంపిణీ చేస్తున్నారు అలాగే నగదు సైతం అందజేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఎలాగైనా తాము గెలవాలని తమకే మద్దతు అందించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

# పెరిగిన చలి తీవ్రత

అసౌకర్యానికి గురవుతున్న చిన్నారులు,వృద్ధులు

ధర్మపురి ప్రభాతవార్త:

గత కొద్ది రోజుల నుండి చలి తీవ్రత పెరగడంతో చిన్నపిల్లలతోపాటు వృద్ధులు అసౌకర్యానికి గురవుతున్నారు. గత వారం రోజుల నుండి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో ఉదయం ,రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరగడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు, ఇండ్లలో ఉండే వృద్ధులు చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారు. ధర్మపురి కూరగాయల మార్కెట్లో కూరగాయలు విక్రయించేందుకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ద్విచక్ర వాహనాలపై కూరగాయలను తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. ఉదయం వేళలో వారు ద్విచక్ర వాహనాలపై వస్తుండడంతో చలిని తట్టుకోవడం ఇబ్బందిగా మారిందని చర్చించుకుంటున్నారు. స్థానికంగా ప్రజలు ఉదయం నుండి రాత్రి వరకు చలి తీవ్రతతో ఇంటి తలుపులు మూసే ఉంచుతున్నారు. అలాగే వ్యాపారులు రాత్రి 8 గంటల వరకే వ్యాపార సంస్థలను మూసివేసి ఇంటికి వెళ్తున్నారు. రాత్రి వేళల్లో వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఏదేమైనా మరి కొద్ది రోజులు చలి తీవ్రత ఇలాగే ఉండవచ్చని,వృద్ధులు, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారు చలి సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి స్థానిక వైద్యులు సూచిస్తున్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మెల్యే విజయ రమణారావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు ఆదివారం నూతనంగా ఎన్నికైన మొట్లపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఎమ్మెల్యే స్వగ్రామంలో ఆదివారం కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి హామీ ఇచ్చారు అనంతరం పాలకవర్గాన్ని శాల్వాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుల మనోహర్ రావు ఉప సర్పంచ్ బొమ్మల సుమలత సదయ్య వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పెగడపెల్లి మండల అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం

▶ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థుల్ని గెలిపించండి

▶ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని నంచర్ల, బతికపెల్లి , పెగడపెల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం నిర్వహించిన స్థానిక ఎన్నికల ప్రచార సభలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పరిపాలన కొత్త స్థాయికి చేరిందని పేర్కొన్నారు. ప్రజల నిత్యావసరాలు, జీవన ప్రమాణాలు, జీవన భద్రతను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన పథకాలు నేడు ప్రతి కుటుంబానికి అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, సర్పంచ్ అభ్యర్థులు కుంటాల మహేశ్వరి విష్ణు, ముంజ మహేశ్వరి మధుకర్, ఒరుగుల అరుణ శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.